నవతెలంగాణ 1
హైదరాబాద్
గురువారం 02 మార్చి 2023

సురభిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-హైదరాబాద్

లంగర్‌హౌజ్‌లోని సురభి హోటల్‌లో బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. టిఫిన్ లో కంకర రాయి వచ్చిందని వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు రాజేశ్వరి, సిరాజుద్దీన్‌లు ఈ తనిఖీలను చేపట్టారు. హోటల్ అపరిశుభ్ర వాతావరణమున్నట్టు, ఫుడ్ కలర్లు వాడుతున్నట్టు అధికారులు ప్రాథమి కంగా గుర్తించినట్టు సమాచారం. ఆహార నమూనాలను ల్యాబ్ కు పంపించినట్టు గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా నాణ్యత లేని ఆహారాన్ని పంపిణీ చేస్తే ప్రజలు 040-2111 1111 హెల్ప్‌లైన్ నెంబర్ ద్వారా లేదా ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.

హెచ్‌ఎం జీ బెన్నీకి శ్రేష్ట సమ్మాన్ 2023 అవార్డు ప్రదానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

క్వెస్ట్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ శ్రేష్ఠ సమ్మాన్ అవార్డ్స్ - 2 కే 23 అవార్డును రహీంపుర బ్రాంచ్ హెచ్‌ఎం జీ బెన్ని కి మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, చైర్మన్ శ్రీనివాస్‌లు అందజేశారు. అధ్యక్షులు జైపాల్, అసెంబ్లీ ఏసీపీ తేజావత్ రామాస్ రాథోడ్, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

- రోజుకు 7గంటలు, వారానికి 5రోజుల పని దినాలు ఉండాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్
- హైదరాబాద్ కలెక్టరేట్, మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించి అమలు జరపాలని, సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న పరిశ్రమలల్లో కనీస వేతనం పీఎఫ్, ఈఎస్ఐ, లీవ్‌లు, ఇతర చట్టబద్ద సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీఐటీయూ ప్రతినిధుల బృందం హైదరాబాద్ డీఆర్వో సూర్యలతను కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా జె.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిస్‌మెంట్స్‌లో వెంటనే వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. 8 ఏండ్లుగా వేతనాలు సవరించకపోవడంతో కోటి మందికి పైగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. 2014 నుంచి ఇప్పటి వరకు రెండుసార్లు కనీస వేతనాల సలహా మండలి ఏర్పాటు చేసి కార్మిక శాఖ ద్వారా ప్రతిపాదనలు తెప్పించుకుని పెండింగ్‌లో పెట్టడం అన్యాయం అన్నారు. యజమానుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ చర్యలకు పాల్పడిందన్నారు. హైదరాబాద్ నగర కార్యదర్శి ఎం. వెంకటేష్ మాట్లాడుతూ 1948 కనీస వేతనాల చట్ట ప్రకారం ఐదేండ్లకోసారి కనీస వేతనాల సవరించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుంచి 2012 మధ్య సవరణ జరిగిందని..15ఏండ్లుకుపైగా వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. కార్మిక సంఘాల ఒత్తిడి మేరకు 2021 జూన్‌లో అయిదు రంగాలకు ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారని.. నేటికి వాటిని గెజిట్ చేయకపోవడంతో అమలుకు నోచుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించకుండా ఉందని, రాష్ట్రంలో ప్రయివేటు పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య నూటికి 90శాతం ఉందన్నారు. వలస కార్మికులకు 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కె. అజయ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సెలవులు ఉద్యోగ భద్రత ఇతర ఏ కార్మిక చట్టాలు అమలు చేయడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ ప్రభుత్వ అధికారులు ఈ సమస్యలపై దృష్టిపెట్టి కనీస వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పని ఒత్తిడి రీత్యా రోజుకు 7 గంటలు, వారానికి 5 రోజుల పని దినం ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమార్ స్వామి, నగర ఉపాధ్యక్షులు సి.మల్లేష్, నాట్కో ఫార్మా యూనియన్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ధర్నా

మేడ్చల్ కలెక్టరేట్ : 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతన జీఓ లను సవరించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలె ధర్నా నిర్వహించారు. సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన కనీస వేతనాలను సవరించకుండా పారిశ్రామిక కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. కనీస వేతనం26 వేల రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఐదు జీఓలను విడుదల చేసిందన్నారు. యాజమాన్యం ఒత్తిడి మేరకు విడుదల చేసిన జీఓలను గెజిట్ చేయకపోవడం దుర్మార్గం అన్నారు . వెంటనే ఈ జీఓలను గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ పీఎఫ్



బోనస్ లివులు ఇవ్వకుండా పారిశ్రామిక యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు బి వి సత్యనారాయణ గందూరి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి వెంకటేశ్వర్లు ఐక్యపు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి సంతోష్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న వీరయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

వీధి కుక్కల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

- మేయర్ గద్వాల విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

వీధి కుక్కల ప్రమాదాల నుంచి విద్యార్థులకు ఎటువంటి ఆపద సంభవించకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి సూచించారు. వీధి కుక్కలపై విద్యార్థులను అప్రమత్తం చేసేందుకు సర్కిళ్ల వారిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, స్వయం సహాయ సంఘాలకు అవగాహన కల్పించడానికి విస్తతమైన కార్యక్రమాలు చేపట్టాలని, వీధి కుక్కలతో ప్రవర్తించే విధానం, చేయాల్సినవి, చేయకూడని పనులపై క్షేత్రస్థాయిలో డిప్యూటీ కమిషనర్లు, పశు వైద్యాధికారులు, ఎస్ఎఫ్ఏలు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ మేరకు హయత్ నగర్ సర్కిల్‌లో కుక్కల బెడదపై జిల్లా పరిషత్ హైస్కూల్, నాగోల్‌లో వీధికుక్కల కాటుకు గురికా కుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, పిల్లల ప్రవర్తనా చర్యలను వివరించారు. కార్యక్రమంలో డీసీ ఎ.మారుతి దివాకర్, వెటర్నరీ అధికారి యాదగిరిరావు, ప్రాజెక్టు అధికారి పి.బలరామ్‌రావు, ప్రిన్సిపాల్, సిబ్బంది, ఎస్ఎఫ్ఏలు, బాలబాలికలు పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుక్కల బెడదపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, వీధి కుక్కల కాటుకు గురికాకుండా ఉండేందుకు పిల్లల ప్రవర్తనా చర్యలు, చేయకూడని చర్యలను వివరించారు.

రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శివరాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వీధి కుక్కల బెడదపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో కుక్కల బెడద, కుక్క కాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూసీడీ, శానిటేషన్ వింగ్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాంకోటిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల /సర్కిల్ నెం.14 గోషామహల్‌లో వీధి కుక్కల బెడదపై ఎంటమాలజీ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కుక్కల బెడదపై నేషనల్ పార్క్, సర్కిల్.నెం.6, మలక్‌పేట్‌లో చెవిటి, మూగ విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన శిబిరం నిర్వహించారు. గౌలిగుడలోని వి.కన్యాశాల బాలికల ఉన్నత పాఠశాల వీధి కుక్కల బెడదపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ సర్కిల్-25 శానిటేషన్ అండ్ ఎంటమాలజీ టీమ్‌తో పాటు, డీఎంఎస్ స్కూల్‌తో కలిసి నిర్వహించబడిన శునకాల బెదిరింపు గురించి చేయవలసినవి, చేయకూడని పనులపై అవగాహన కల్పించారు. నాంపల్లి గోషామహల్ సర్కిల్-14లోని మాలకుంట మహిళా సంఘాలలో కలిసి కుక్కల బెడదపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

బీసీ వ్యతిరేక వైఖరిని బీజేపీ విడనాడాలి

- ఎంపీ ఆర్. కృష్ణయ్య



నవతెలంగాణ. అంబర్‌పేట

బీసీల పైన బీజేపీ వ్యతిరేకత వీడి పార్లమెంట్‌లో బీసీ బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలని, ఎన్నికలలో బీసీ లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనిజాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాం డ్ చేశారు. కాచిగూడ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్వ ర్యంలో జరిగిన సమావేశంలో కృష్ణయ్య పాల్గొని ప్రసం గించారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం బీసీలను మతాల పేరుతో విభజిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభు త్వంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ చట్టం లాగా బీసీల చట్టం కూడా తీసుకురావాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను వెంటనే ప్రవేశపెట్టాలని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లాగా దేశవ్యాప్తంగా గురుకుల పాఠశా లలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నార్సింగి శ్రీ చైతన్య కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ విద్యార్థి సాత్విక్ మృతికి కారకులైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు నష్టపరి హారం ఇప్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు ర్యాంకులు ఆశ చూపి పట్టపగలు దోపిడీకి పాల్పడుతున్నాయని అన్నారు. వేలకు వేల ఫీజులు దోపిడీ చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలలోని అందరి విద్యార్థులకు ర్యాంకులు రావని ప్రభుత్వాలకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు..శ్రీ చైతన్య నారాయణ లాంటి విద్యా సంస్థలను ప్రభుత్వమే నియంత్రించాలని.. ఒక విద్యా సంస్థ పేరుతో ఒకటే బ్రాంచ్‌ను నడిపేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాలను కలుపుకొని మూకుమ్మడిగా అన్ని విద్యాసంస్థలకు తాళాలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపేష్ సాగర్, నీలం వెంకటేష్, కోల జనార్దన్, ప్రశాంత్, రాజేందర్, నందగోపాల్, సుమన్, రాబిన్,నిఖిల్, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ కలలకు ఆధునీకరణ తోడవ్వాలి

- సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



నవతెలంగాణ-హైదరాబాద్

శాస్త్రీయ కళలను కాపాడుతూ వాటి వైభవాన్ని ముందు తరాలకు కొత్తదనంతో అందించే ప్రయత్నం చేస్తున్నామని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శాస్త్రీయ నత్య గురువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో శాస్త్రీయ నత్య సంగీతాన్ని రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విశ్వవిద్యాలయాల్లో కూడా పరిచయం చేసే విధంగా ప్రణాళిక చేస్తున్నామన్నారు. కళాభిమానులు అందరి సహకారంతో నిత్యప్రక్రియలో నూతనత్వాన్ని తీసుకురావడానికి కషి చేస్తామన్నారు. శ్రీశ్రీ, గుర్రం జాషువా, గురజాడ ల దేశభక్తి గేయాలకు అభ్యుదయ పాటలకు శాస్త్రీయ నత్యాలను జోడించి కలలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. బాలోత్సవం ఉపా ధ్యక్షులు కే సుజావతి ,ఎన్ఆర్ఐ సుశీల దూది ప్రొఫెసర్ రత్న శ్రీ ,సంధ్య ,పుష్ప ,శరత్ మాస్టర్ ,రేపల్లె కష్ణ, వాల్మీకి, పీఎస్ మూర్తి ,రత్నాకర్ రావు, అనిలా తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక తయారీకి మారు పేరు గౌరీ జ్యువెలర్స్

- గౌరీస్ జ్యువెలర్స్ సీఈఓ గౌరీ

నవతెలంగాణ- బంజారాహిల్స్

ప్రత్యేక తయారీకి గౌరీస్ జ్యువెలరీస్ మారుపేరని గౌరీస్ జ్యువెలరీస్ వ్యవస్థాపకులు, సీఈఓ గౌరీ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను గ్రాండ్ మోడల్స్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ స్టోర్‌లో మహిళలు, పురుషుల కోసం అద్భుతమైన బంగారు, వజ్రాల ఆభరణాలు, నెక్లెస్ సహా కంకణాలు, చెవిపోగులు, వలయాలు మరింత అందంగా ఉండేం దుకు పని చేస్తాయన్నారు. గౌరీ జ్యువెలరీ కొత్త స్టోర్ ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవాన్ని ఇస్తుందని చెప్పారు. సంప్రదాయ శిల్పకళను సమకాలీన డిజైన్లతో మేళవించిన అద్భుతమైన ఆభరణాల సేకరణను క్యూరేట్ చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నమన్నారు. కస్టమర్లకు వీలైనంత ఉత్తమ నాణ్యత, సేవ అందించడానికి తాము కట్టుబడి ఉన్నమని తెలిపారు. ఈ ఈవెంట్‌లో ఎంపిక చేసిన వస్తువులపై ప్రత్యేకమైన డిస్కౌంట్లతో సహా ప్రత్యేక ఆఫర్లు, ప్రమోషన్లు ఉంటాయన్నారు.

పీఆర్సీ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

- రాష్ట్ర ఎలక్ట్రిసిటీ పవర్ జేఏసీ నాయకులు
- బేగం బజార్ డీఈ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రభుత్వం ఉద్యోగులకు, కార్మికులకు అందించే పీఆర్సీ పట్ల నిర్లక్ష్యం తగదని, వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ పవర్ జేఏసీ డిమాండ్ చేసింది. బేగంబజార్ ఎలక్ట్రిసిటీ గోషామహల్ డీఈ కార్యాలయం ముందు ఉద్యోగులు, కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ డీఈ నెహ్రూ నాయక్, జాయింట్ సెక్రెటరీలు ఏఈ మల్లేష్ రాజు, కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎస్ నరసింహ, యు రవి శంకర్ లు మాట్లాడుతూ.. 2022 ఏప్రిల్ నుండి పెండింగ్లో ఉన్న పీఆర్సీ ని ఉద్యోగులకు, కార్మికులకు వెంటనే అందజేయాలన్నారు. పీఆర్సీ చెల్లిస్తామంటూ జాప్యం చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల డివిజన్లో ఉద్యోగులు, కార్మికులు పీఆర్సీని తక్షణమే చెల్లించాలన్నారు. అనంతరం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(టీ ఎస్ యు ఈ ఈ యు) సీఐటీయు బేగంబజార్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మున్నిలాల్ నాయక్ మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో 23,663 మంది ఆర్టిజన్ కార్మికులను జె ఎల్ ఎమ్ కు కన్వెర్షన్ చేయాలన్నారు. వారికి పర్సనల్ పే బేసిక్ లో కలిపి పీఆర్సీ అమలు చేయాలన్నారు. కార్మికులకు పాత బకాయిలు కొత్త పీఆర్సీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జేఏసీ నాయకులతో పాటు డివిజన్ యూనియన్ ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి

- పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి నాగరాజు

నవతెలంగాణ-అడిక్‌మెట్



కార్పొరేట్ విద్యాసంస్థలను తెలంగాణలో రద్దు చేయాలని పి.డి.ఎస్.యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులను మానసికంగా, శారీరకంగా హింసకు గురిచేస్తూ విద్యాబోధనలు చేస్తూ ర్యాంకుల వేటలో విద్యార్థుల పట్ల అనుచిత వ్యాఖ్యలతో విద్యార్థులను కొడుతూ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తూ వారి ఆత్మహత్యలకు కారకులవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వస్తే తెలంగాణలో కార్పొరేట్ విద్యావ్యవస్థను రద్దు చేస్తా అని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ నేడు కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముగాస్తున్నారని, విద్యార్థుల ఆత్మహత్యలకు పరోక్షంగా ప్రభుత్వం కారణమవుతోందన్నారు. ఇకనైనా ఈ కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దుచేసి కామన్ విద్య తీసుకురావాలని డిమాండ్ చేశారు. సాత్విక్ ఆత్మహత్యకు కారకులైన అందరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ విద్య సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలపైన హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమ పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రజలకు సేవలందించడంలో నిరంతరం ముందుంటాం

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ



మెరుగైన పాలన అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తామని, ప్రజలకు సేవ చేయడంలో ఎల్లవేళలా ముందుంటామని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిర్మించ తలపెట్టిన బంగారు తెలంగాణలో తమవంతు బాధ్యత నిర్వర్తిస్తామని చెప్పారు. బుధవారం డిప్యూటీ మేయర్ జన్మదినం సందర్భంగా తార్నాకలోని క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ వాసులు, కార్మిక నాయకులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు (టీటీయూసీ) మోతె శోభన్ రెడ్డి సమక్షంలో ఆమె కేక్ కట్ చేసి, క్యాంప్ కార్యాలయం ఎదుట మొక్క నాటి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తిని చాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం అనంతరం తెలంగాణ అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని, మహానగరం విశ్వనగరంగా రుపుదిద్దుకుంటోందని అన్నారు. ఐటీ పార్కులు, ఫ్లై ఓవర్లు, పరిశ్రమలు తెలంగాణ రూపురేఖలు మార్చేస్తున్నాయని, హైదరాబాద్ సైతం దేశంలోని ఇతర నగరాలకు ధీటుగా పురోగతి సాధిస్తోందని అన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు మరిన్ని మెరుగైన చర్యలు తీసుకుంటామని, ఇందుకు అన్నివిధాలా సహకరిస్తున్న మం త్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్లు, చైర్మెన్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు డిప్యూటీ మేయర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆధునిక చికిత్సతో వైద్యం సులువు

నవతెలంగాణ-బంజారా హిల్స్



అధునాతన పరికరాలకు శాస్త్రీయ సాంకేతిక నిపుణత అనుభవం ఉన్న వైద్యులతో వైద్యం ఎంతో సులువని తద్వారా రోగి సాధారణ జీవితం గడపడం జరుగుతుందని కేర్ ఆస్పత్రి యూరాలజీ అధిపతి డాక్టర్ వంశీక్రిష్ణ అన్నారు. ప్రొస్టేట్ సమస్యతో బాధపడుతున్న వారికీ ఆపరేషన్ అవసరం లేకుండా ఒక్క అధునాతన చికిత్సను (యూరోలిఫ్ట్)ను ఇప్పుడు బంజరాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ అందుబాటులోకి తెచ్చారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. విస్తారిత ప్రొస్టేట్ సమస్యతో బాధపడుతున్న పురుషులకు ఇప్పుడు నూతన, అధునాతన, అతి తక్కువ హానికర చికిత్సను బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్‌లో అందిస్తున్నట్టు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి సారిగా కేర్ హాస్పిటల్స్ బంజారాహిల్స్ యందు సాధారణంగా ప్రొస్టాటిక్ ఎన్లార్జ్మెంట్ అని పిలవబడే బెనిగి ప్రొస్టటిక్ హైపర్ప్లాసియా (బి. పి. హెచ్.) కు నాన్ సర్జికల్ అయిన యూరోలిఫ్ట్‌ను ప్రక్రియ ద్వారా అధునాతన చికిత్సను అందిస్తునట్లు తెలిపారు. ఈ ప్రక్రియ సాంప్రదాయ శస్త్రచికిత్సలా కాకుండా, యూరోలిఫ్ట్ లోకల్ ఎనస్థీషియా కింద నిర్వహించబడే ఒక డే-కేర్ ప్రక్రియ. దీని కోసం ఆస్పత్రిలో ఉండనక్కర్లేదు. పైపెచ్చు తక్కువ ఆపరేటివ్ నొప్పిని కలిగి ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ మూత్రనాళ అడ్డంకికి కారణమయ్యే విస్తారిత ప్రొస్టేట్ కణజాలాన్ని ఎత్తడానికి పట్టుకోవడానికి చిన్న ఇంప్లాంట్లను ఉపయోగిస్తుందన్నారు. దీనిలో కటింగ్ లేకుండా,చేయడం లేదా కణజాలం తొలగింపు,లేదా కణజాలం ధ్వంసం చేయడం వంటివి ఉండవన్నారు. అందువలన ఇది అనువైన సర్జరీగా అలాగే నాన్-సర్జికల్ ఎండోస్కోపిక్ విధానంలో, మూత్ర విసర్జన మార్గంలోకి ఒక సున్నితమైన స్కోప్ పంపబడుతుంది. ఒక ఓపెన్ పాసేజ్ ఏర్పడుతుంది కావున ప్రక్రియ మొత్తం 10-15 నిమిషాలు సమయం పడుతుందని వివరించారు. రోగి అదే రోజు మూత్ర పైపు (కాథెటర్) లేకుండా ఇంటికి వెళ్లిపోవచ్చునని, ఈ ప్రక్రియ చికిత్స తర్వాత మొదటి వారంలోనే రోగ లక్షణాలనుండి త్వరగా ఉపశమనం అందిస్తుందన్నారు. రోగి త్వరగా కోలుకోవడానికి, తిరిగి సాధారణ స్థితికి రావడానికి సహాయం చేస్తుందన్నారు. లైంగిక పనితీరును నిలుపుకోవాలనుకునే జీవిత కాలం మందులు తీసుకుని పురుషులలో ఇది ప్రత్యేకంగా, ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. బెనిగె ప్రొస్టాటిక్ హైపర్ సియా (బిపిహెచ్) 60 ఏండ్లు దాటిన పురుషులలో సగం మందికి పైగా వారిలో, సహజంగా - వెంట వెంటనే మూత్రానికి వెళ్లాలనిపించడం, మరీ ముఖ్యంగా రాత్రిపూట, మూత్రం కారడం, లేదా డ్రిబ్లింగ్, బలహీనమైన మూత్ర ప్రవాహం, మూత్ర విసర్జన మొదలెట్టడంలో ఇబ్బంది వంటి లక్షణాలను కలిగిస్తుందన్నారు. చికిత్స చేయకుండా అశ్రద్ధ వహించి,వదిలేస్తే, బీపీహెచ్ కిడ్నీ, మూత్రాశయం మూత్రమార్గం, అంటువ్యాధులు వంటి ఇతర సమస్యలకు దారి తీస్తుందన్నారు.

కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, యూరాలజిస్టు ఈ నాన్- సర్జికల్ ఎండోస్కోపిక్ ప్రక్రియ కోసం కొందరు రోగులను పొటెన్షియల్ కాండిడేట్స్ పరీక్షించారు. వీరిలో - అభ్యర్థులు సాధారణంగా 50 నుండి 85 సంవత్సరాల వయస్సు గలవారు. మూత్రనాళ సమస్యల లక్షణాలతో, బాధపడుతూ గత 6 నెలలుగా మందులు వాడుతున్నారు. ఇంకా వీరికి ప్రొస్టేట్ క్యాన్సర్ రిస్క్ ఉందని అంచనా వేయబడ్డారు. "ఇప్పుడు ఈ సమస్యతో బాధపడేవారికి సర్జరీ బదులుగా - ఒక నాన్ సర్జికల్ ఎండోస్కోపిక్ విధా నం మేము అందుబాటులోకి తీసుకురావడం ఆనంద దాయ కం, మేము ఇంత వరకు చికిత్స చేసిన పేషెంట్స్ ఎక్స్ లెంట్ రిజల్ట్స్ రావడం శుభ పరిణామం' అని డాక్టర్ వంశీ క్రిష్ణ తెలిపారు.విస్తారిత ప్రోస్టేట్ తో బాధపడే పురుషులకు అందుబాటులో ఉన్న అన్ని యూరోలిఫ్ట్ వైద్య విధానాలు గురించి తెలుసుకొని, అర్థం చేసుకోవాలని, వారికి అనువైన చికిత్సను వెంటనే చేయించుకోవాలని ఆపరేటింగ్ ఆఫీసర్ నీలేష్ గుప్త ఈ సందర్భంగా తెలిపారు.

రోడ్డు భద్రత అవగాహన సదస్సు

నవతెలంగాణ-మెహిదీపట్నం



నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బేగం పేట ట్రాఫిక్ శిక్షణ సంస్థ పోలీసులు, విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రత అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ శిక్షణ సంస్థ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ రాజు విద్యార్థులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. అంతేకాకుండా విద్యార్థులకు వారి జీవితంలో క్రమశిక్షణ, ఏకాగ్రత సమయం విలువను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన విద్యా ర్థులకు కలిగిన సందేహాలను నివత్తి చేశారు. కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వరలక్ష్మి, ట్రాఫిక్ శిక్షణ సంస్థ సిబ్బంది వెంకటప్రసాద్, మజీద్ ఖాన్, నర్సింలు, ప్రియదర్శిని కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వీధి కుక్కల దాడుల నేపథ్యంలో గోషామహల్ సర్కిల్ -14 జీహెచ్‌ఎంసీ వెటర్నటీ ఆధ్వర్యంలో మంగళ హాట్ డివిజన్‌లో మహిళా గ్రూప్ సభ్యులకు, ప్రజల కు వీధి కుక్కల దాడుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా వెటర్నటీ ఆఫీసర్ డాక్టర్ సబిత మాట్లాడుతూ.. వీధి కుక్కలు గుంపుగా ఉన్నచోటికి వెళ్లకుండా వేరే దారి గుండా వెళ్లాలని సూచించారు. కుక్కలను రాళ్లతో గాని ఇతర ఏ వస్తువులతో కొట్టకూడదని, అవి పైకి వచ్చే క్రమంలో పారిపోకుండా నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్లాలన్నారు. కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం వీధి కుక్కల దాడుల నివారణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో యూసీడీపీఓ విద్యాసాగర్, కార్పొరేటర్ శశికళ కష్ణ, జీహెచ్‌ఎంసీ అధికారులు, సీఓ రాంబాబు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

సోషల్ సైన్స్ డీన్‌గా ప్రో.కె.స్టీవెన్ సన్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్స్ డీన్‌గా జర్నలిజం విభాగం హెడ్, హెచ్‌సీడసి, డ ప్రెస్ డైరెక్టర్ ప్రో.కె.స్టీవెన్ సన్ నియమితులయ్యారు. ఆయనకు ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ ఉడుముల సుధాకర్ రెడ్డి, ప్రో.మురళీధర్ రెడ్డితో పాటుగా అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపి పలువురు సత్కరించారు.

అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చెయ్యాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్



నవతెలంగాణ-హైదరాబాద్

అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ రక్షణ అంగన్వాడి ఉద్యోగుల హక్కుల సాధన కోసం తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ చౌరస్తా లో ప్ల కార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని పరిష్కరించకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నేరతున్నట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. నూతన విద్యా విధానం ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి పేదలతో పాటు అంగన్వాడి ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఇలాంటి ప్రమాదకర నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించక పోవడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలో తన పరిధిలోని సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ,తన పరిధిలో ఉన్న అంగనవాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయడం కనీస వేతనం 26 వేల వేతనం అమలు చేయటం పెన్షన్, ఈఎస్ఐ ఈపీఎఫ్, ఉద్యోగ భద్రత ,లాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు . సంవత్సరాల తరబడి ఇతర బిల్స్ చెల్లించకుండా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ రాష్ట్రంలో చెల్లించటం లేదని, నగరంలో అంగన్వాడీ ఉద్యోగులపై ఉన్నతాధికారుల వేధింపులు అరాచకాలు కొనసాగుతున్నాయన్నారు. ఉద్యోగులపై ఉన్నత అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో పెద్ద ఎత్తున అంగన్వాడి ఉద్యోగులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మార్చి 3 వరకు జరిగే రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు జె.కుమార్ స్వామి, కార్యదర్శి ఎం వెంకటేష్, నగర ఉపాధ్యక్షులు అజయ్ బాబు. నగర సహాయ కార్యదర్శి టి మహేందర్ . నగర నాయకులు పుల్లారావు, నాయకులు ఈశ్వరి. భువనేశ్వరి అనురాధ ఐలమ్మ నీరజ పాల్గొన్నారు.

గండిమైసమ్మలో 'వైద్య మెడికల్స్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మలో నూతనంగా ఏర్పాటు చేసిన 'వైద్య మెడికల్స్'ను బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు సాయి యాదవ్, మహేందర్ యాదవ్ మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కండ్లకోయలో సీపీఆర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-దుండిగల్
మేడ్చల్ జిల్లా కండ్లకోయలో సీపీఆర్ ట్రైనింగ్ సెంటర్‌ను ఐటీ, పురపాలక శాఖమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వైద్య-ఆరోగ్య, ఆర్థిక శాఖమంత్రి హరీష్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్మిక శాఖమంత్రి మంత్రి మల్లారెడ్డి మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల టీచర్స్, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- **సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**



నవతెలంగాణ - బాలానగర్
అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మొదటి రోజు బుధవారం బాలానగర్ తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె విజయవంతమైంది. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. బాలానగర్ తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్‌లు పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలే అధికంగా ఉన్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా గత 40 సంవత్సరాలకు పైగా ఐసిడిఎస్‌లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నా వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవీ ప్రభుత్వం నేటికీ కల్పించలేదని తెలిపారు. దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పక్కన ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తెలిపారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు కూడా ఇచ్చారని, పశ్చిమబెంగాల్, కేరళ తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రే అంగన్వాడి వర్కర్స్ పేరును టీచర్స్‌గా పేరు మాత్రం మార్చారు కానీ సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలను మాత్రం ప్రభుత్వం ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లతో సమానంగా వేతనం, తదితర సౌకర్యాలను కల్పించాలని, ప్రగతి భవన్ సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీ ఉద్యోగులకు ఇవ్వాలని, రిటైర్మెంట్, బెనిఫిట్, టీచర్లకు ఐదు లక్షలు, హెల్పర్లకు మూడు లక్షలు ఇస్తూ, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అనేక సంవత్సరాల నుండి అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రంలో అడుగుతున్నారని, అదేవిధంగా 2002 మే నెలలకు అంగన్వాడి ఉద్యోగుల 1972 గ్రాడిటీ చట్టం వర్తింపజేయాలని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చినా తెలంగాణ ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని మొత్తంగా టీచర్స్ అండ్ హెల్పర్స్ 152 మంది ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వో అహల్య కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జగన్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ వసంత, జైతున్, స్రవంతి, సంగీత, అనురాధ, రమాదేవి, స్వప్న, యమున, లావణ్య, సారిక, లక్ష్మి సౌజన్య, శ్వేత, దస్తగిరమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- **కరపత్రం ఆవిష్కరణలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగించుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరుద్యోగ యువతకు సూచించారు. కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ (తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, ఐజేయూ) యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 11న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కరపత్రాన్ని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జర్నలిస్ట్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, ఈనెల 11వ తేదీన కూకట్‌పల్లి వివేక్‌నగర్ కాలనీలోని ద్వాదశ జ్యోతిర్లింగ శివాలయం ప్రాంగణంలోని శ్రీశ్రీ పుల్లూరి వాసుగారి కళ్యాణ మండపం, మెట్రో పిల్లర్ నంబర్ 818 సమీపంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అన్నారు.

ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 56 ప్రముఖ కంపెనీలు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు చేయనున్నాయని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్, ఐటిఐ, డిప్లొమా, ఎంబిఎ, బీఫార్మసీ, డిఫార్మసీ, ఎంసీఏ విద్యార్హత కలిగిన నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సీనియర్ జర్నలిస్ట్ పరమేష్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.ఎ.కరీమ్, గౌరవ అధ్యక్షుడు కొనకంచి కృష్ణ, ఉపాధ్యక్షుడు కిరణ్, కార్యనిర్వాహక కార్యదర్శి నవీన్‌రెడ్డి, జర్నలిస్టులు గంగరాజు, రాము సామల, నవీన్ గౌడ్, మాణిక్య రెడ్డి, హరిబాబు, అంబటి వెంకట్, వేణు, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధి కాండూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిడ్స్ అండ్ క్రేయాన్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ - కూకట్‌పల్లి
ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీలోని ఎస్ఎస్‌డి గ్రామర్ హై స్కూల్ 26 సంవత్సరాలను విజయవంతంగా పూర్తిచేసుకుని 27వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేటి తరానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో, 2012లో కిడ్స్ అండ్ క్రేయాన్స్ సిబియస్ వింగ్‌ని ఎక్సీడ్ సిలబస్‌తో ప్రారంభించారు. విజయవంతంగా 10 సంవత్సరాలను పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, స్కూల్ యాజమాన్యం వారు నృత్యాంజలి 2023 వార్షిక ఉత్సవాలను, గాజుల రామారంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాజమాన్యం వారు సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేసి పాఠశాల విద్యార్థులు, చిన్నారులతో ఈ కార్యక్రమంలో భాగంగా దశావతారం, సైరా, తెలంగాణ, రైతే రాజు, ట్రిపుల్ ఆర్, ఏకత్వం మరియు భిన్నత్వం లాంటి పాత్రలతో విద్యార్థులు వారి ప్రతిభను నిరూపించుకోవడం జరిగింది. పిల్లలు డ్యాన్స్, యాక్టింగ్, ఏకపాత్రాభినయం, స్కిట్, యోగ, కరాటే, లేజియమ్, మార్చ్ ఫాస్ట్ మొదలైన కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ సురభి రవీందర్‌రావు, సురభి దుర్గావాణి, డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, సురభి తేజస్విని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై వార్షికోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

దివంగత తుపాకుల శివశంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

నవతెలంగాణ- హైదరాబాద్
పూడూర్ గ్రామ సొసైటీ మాజీ చైర్మెన్, శివంపేట పోచమ్మ- మైసమ్మ దేవాలయ మార్గ నిర్దేశకులు కీర్తిశేషులు తుపాకుల శివశంకర్ ముదిరాజ్ సతీమణి నాగమణి అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించారు. కాగా విషయం తెలుసుకున్న టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు సింగరేణి పోచయ్య, వార్డు సభ్యుడు యాటవెల్లి హనుమంత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు కోలా వెంకటేష్, గ్రామ పెద్దలు పుట్నల నర్సింహ ఉన్నారు.



విద్యుత్ ఉద్యోగులందరికీ వేతన సవరణ అమలు చేయాలి

- **డీఈ కార్యాలయం ఎదుట తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ధర్నా**



నవతెలంగాణ - బాలానగర్
విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం బోయిన్‌పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి విద్యుత్ డివిజనల్ ఇంజినీర్ బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. అనంతరం జేఏసీ కన్వీనర్ సతీష్-బాబు, జాయింట్ సెక్రెటరీ శామ్యూల్ జాన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కేవర్ కుమార్, ప్రసాద్ రాజు, హరిప్రసాద్ మరియు మహిళా ప్రతినిధి టి.లలిత తదితరులు ప్రసంగిస్తూ విద్యుత్ ఉద్యోగులందరికీ వేతన సవరణ అమలు చేయాలని, 1999 - 2004 సంవత్సర మధ్య కాలంలో నియమితులైన విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పరిమితి లేని మెడికల్ క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పించాలని, పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా కొత్త నియా మకాలు చేపట్టి పనిభారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు మద్దిలేటి, మల్లేష్, నాగేశ్వరరావు, వెంకటేష్, చంద్రశేఖర్, సంగమేశ్వర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- **ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి జంగిటి మల్లేష్**



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
వికలాంగుల సమస్యలను ప్రభుత్వం తక్షణ పరిష్కరించాలని ఎన్.పి.ఆర్.డి. మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిటి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్.పి.ఆర్.డి. సభ్యులతో కలిసి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఎన్.పి.ఆర్.డి సంఘం అనేక ఉద్యమాలు నిర్వహించిందని గత పది సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. వికలాంగులకు ప్రస్తుతం అందిస్తున్న స్వయం ఉపాధి రుణాలు జిల్లాకు 26 యూనిట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని, దీనివల్ల వికలాంగులు ఏ విధంగా సాధికారత సాధిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి రుణాల యూనిట్లను మండలానికి 20 చొప్పున పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి. నాయకులు టి.అనంతం, ఎం.రాజు, నారాయణ, శ్రీనివాస్, మహిళా నాయకురాలు టి.అంజురాణి, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ రాజుని కలిసిన శ్రీవెంకటేశ్వర కాలనీ ప్రజలు

నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర కాలనీకి చెందిన ప్రజలు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, రఘుపతిరావు, ఎండి ఉమర్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తరపున వారి సతీమణి జ్యోతి చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తన తోటి మహిళా టీచర్లతో కలసి సైదాబాద్ మండలంలో రెండు జూనియర్ కళాశాలు, పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఒక అంధ పాఠశాల యందు ప్రచారం నిర్వహించారు. పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ సైదాబాద్ మండల నాయకులు మందడి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయ టీచర్, ఫిజికల్ డైరెక్టర్లు పర్వత్ గౌడ్, జక్కయ్య పాల్గొన్నారు.

నీత గ్లోరీకి సావిత్రిబాయి పూలే అవార్డు



నవతెలంగాణ కంటోన్మెంట్

మల్కాజిగిరి నియోజకవర్గం దళిత సేవ సంఘర్ష సమితి మహిళా అధ్యక్షురాలు బీఆర్ఎస్ అల్వాల్ మున్సిపాల్టీ ఉపాధ్యక్షురాలు అయినా నీతగ్లోరీకి విశ్లారి ఫౌండేషన్ వారు సావిత్రిబాయి పూలే పురస్కారం అవార్డును అందజేశారు. నీత గ్లోరీ మల్కాజిగిరి, ఆల్వాల్ తిరుమలగిరి, లాల్ బజార్, తదితర ప్రాంతాలలో అనేక సామాజిక కార్యక్రమాలు చేయగా ఆమె సేవలను గుర్తించి విశ్లారి ఫౌండేషన్ వారు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ప్రాంతాలతో పాటు కంటోన్మెంట్ ప్రాంతంలో సామాజిక సేవలను చేసిన వారిని గుర్తించి తమ సంస్థ అవార్డును ఇచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని గ్లోరీకి అవార్డును అందజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 14 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలను అధికారులందరూ సమన్వయంతో ఉండి పకడ్బందీగా నిర్వహించాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. ఈనెల 13న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఎన్నికల అధికారులు పాపిరెడ్డి, రంగాచారి, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 14 పోలింగ్ కేంద్రాలకు గాను 8 పోలింగ్ కేంద్రాలను కీసరలో, 6 పోలింగ్ కేంద్రాలను మల్కాజిగిరిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 6,536 మంది ఉపాధ్యా యులు ఓటర్లుగా ఉన్నారని వారు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ నిర్ణయించినందున అందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు అవసరమైన మేరకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో సిద్ధంగా ఉంచాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరుగుతుందని అందుకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీటి వసతి, వెబ్ క్యాస్టింగ్, విద్యుత్తు సౌకర్యం కల్పించాలని, మూత్రశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని దీనికి సంబంధించి ఆయా కేంద్రాల్లో ఇప్పటి నుంచే అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు ముందుగానే సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర సామాగ్రితో వెళ్ళాల్సి ఉంటుందని, వారికి ప్రత్యేకంగా పోలీసు బందోబస్తుతో కూడిన బస్సులలో వెళ్ళేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని తదితరాలు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న బ్యాలెట్ బాక్సులను ఆయా కేంద్రాలకు అవసరమైన మేర పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంలో పోలీసు అధికారులు ఆయా కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు కల్పిస్తారని వివరించారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవస రమైన అన్ని ఏర్పాట్లు పోలింగ్ కేంద్రాల్లో చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఎన్ని కల అధికారులు పాపిరెడ్డి, రంగాచారి, సెక్టోరియల్ అధికా రులు, నోడల్ అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డికి ప్రమాదం తప్పింది. కీసర రింగ్ రోడ్డు వద్ద ఎమ్మెల్యే వెళ్తున్న వాహనం ముందు వెళ్తున్న మరో వాహనానికి కుక్కలు అడ్డు రావడంతో సడెన్ బ్రేక్ వేయడంతో ఆగిపోయింది. దాంతో వెనకాల ఉన్న ఎమ్మెల్యే వాహనం ఆ వాహనాన్ని ఢీకొనడంతో ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలయ్యాయి. తాను సురక్షితంగా ఉన్నానని, కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే తెలిపారు.

నూతన రోడ్డు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ వైష్ణవి ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా వేస్తున్న రోడ్డును కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ గౌడ్, కాలనీవాసులు నాగిళ్ల బాల్ రెడ్డి, ఈశ్వరయ్య, తోటకూర సురేష్ రెడ్డి ,రామకష్ణ, రవి, సంతోష్ ,మల్లేష్ ,వీరస్వామి, కష్టారెడ్డి, శేఖర్ నాయక్

బ్యాడ్మింటన్ ఆడుతూ గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-మల్కాజిగిరి

బ్యాడ్మింటన్ ఆడుతున్న ఓ వ్యక్తి హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. మల్కాజిగిరిలోని మధుసూదన్‌నగర్‌కు చెందిన పరమేష్ యాదవ్ (39) లాలాపేట్‌లోని ప్రో. జయశంకర్ ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్ ఆడుతున్నాడు. ఈ క్రమంలో అతనికి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలి అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న లాలాగూడా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పాలన వస్తేనే అన్ని వర్గాల వారికి మేలు



- కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

నవతెలంగాణ -నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పాలన వస్తేనే...అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నందికంటి శ్రీధర్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గంలోని 133 డివిజన్ మచ్చ బొల్లారంలోని రాజీవ్ గృహకల్ప లో హాత్ సే హాత్ జో డో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిష్టానం ఆదేశానుసారం మల్కాజిగిరి నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. చేయి చేయి కలిపి బంగారు తెలంగాణ నిర్మించే దిశగా అడుగులు వేయాలని, ప్రతీ ఇంటికి పోయి ప్రజలతో వారి సమస్యలపై చర్చించాలని సూచించారు. రాజీవ్ గృహ కల్ప గృహ సముదాయము కాంగ్రెస్ హయాంలోనే చేపట్టామని, ఇప్పట 'వరకు ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. నీటి సరఫరా లేక స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపిస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇచ్చే విధంగా, గ్యాస్ సిలిండర్లు రూ. 500కే వచ్చే విధంగా చూస్తామని తెలిపారు నాయకులు డోలి రమేష్, చంద్రశేఖర్, సి ఎల్ యాదగిరి, చందు, పవన్ కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, వీనస్ మేరీ, నిర్మల, సుభాషిని తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సాయన్న దశదినకర్మకు హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు



వతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్యే సాయన్న దశదినకర్మను బుధవారం ఇంపీరియల్ గార్డెన్‌లో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ అలీ, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు, నగరంతో పాటు పలు నియోజక వర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. సాయన్న చిత్రపటానికి పూలను మాలలను వేసి నివాళులర్పించారు అలాగే మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వరరెడ్డి, పాండు యాదవ్, లోకనాథం, ప్రభాకర్, కేశవ రెడ్డి తో పాటు ఆలూరు నాయకులు అర్పించారు. ఈ సందర్భంగా సాయన్న కుమార్తెలను కుటుంబ సభ్యులను మంత్రులు పరామర్శించారు. అలాగే మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ డైమండ్ చౌరస్తాలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.



అత్యాధునిక ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లను ఆవిష్కరించిన కిరణ్ టీవీఎస్



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్, ఎంజీ రోడ్‌లోని కిరణ్ టీవీఎస్ షోరూంలో టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రారంభించినట్టుగా టీవీఎస్ కంపెనీ మంగళవారం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా టీవిఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్, ఏరియా మేనేజర్ విశాల్ విక్రమ్ సింగ్ హాజరై రెండు మోడళ్లను లాంఛనంగా ఆవిష్కరించారు టీవీఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్ ఏరియా సర్వీస్ మేనేజర్ బాలకష్ణన్, ఈ మొబిలిటీ స్టేట్ హెడ్ రవి కిరణ్, కిరణ్ టీవీఎస్ ప్రమోటర్‌లు రాజేష్ ధండా, సాకేత్ కుమార్‌లు పాల్గొన్నారు. కిరణ్ టీవీఎస్ మూడు దశాబ్దాలుగా ఎంతో విశ్వసనీయమైన టీవీఎస్ డీలర్‌గా జంట నగరాలలోని ఖాతాదారులకు తన సేవలను అందిస్తున్నది. ఐక్యూబ్, ఐక్యూబ్ - ఎస్ అనే ఈ రెండు మోడల్స్, 5 రంగులలో 3 వేరియంట్లలో, అత్యాధునిక సాంకేతికతతో దూసుకుపోతూ నేటి యువతరాన్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నది. బ్యాటరీలు , మోటారు రెండింటికీ 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ.ల వారంటీతో ఈ వాహనం అందుబాటులో ఉంది. ఐక్యూబ్ రూ .1,15,283, ఐక్యూబ్ - ఎస్ రూ .1,21,413 ల ఎక్స్ - షోరూమ్ ధరతో కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ ఈ. సి నగర్ కాలనీ వాసులు సత్తి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. కాలనీకి సంబంధించిన సీసీ రోడ్లు, డ్రయినేజీ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. అందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ. సి నగర్ కాలనీ వాసులు సత్తిరెడ్డి, ప్రసాద్, శ్రీహరి, సామేలు, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హెలెన్ కెల్లర్స్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థుల ఫేర్ వెల్



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

నేరేడ్ మెట్ లోని 'హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్' లో బుధవారం బధిర విద్యార్థులు నిర్వహించిన ఫేర్ వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 800 మంది బధిర విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బధిర విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డిగ్రీ విద్యార్థుల చేసిన ర్యాంప్ వాక్ చూపరులను ఆకట్టుకుంది. ఇందులో పాల్గొన్న 30 మంది పురుషులలో తిలక్‌ను మిస్టర్ హెలెన్ కెల్లర్ గాను, వాసవిని మిసెస్ హెలెన్ కెల్లర్ గాను ఎంపిక చేశారు. ఇంటర్ విద్యార్థులు జేస్సి బాయ్, ఎం. అజయ్ 'నాటు నాటు..' పాట కు వేసిన స్టెప్స్ అదిరి పోయాయి. అలాగే ఇంటర్ విద్యార్థినులు చేసిన కోలాటం గ్రూప్ సాంగ్ ఆకట్టుకుంది. స్కూల్ బధిర విద్యార్థులు చేసిన ' మస్తిని' సాంగ్ చాల చక్కగా నేర్పిన నవీన టీచర్‌ను అందరూ మెచ్చుకున్నారు.

ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్ అధిపతి లయన్ ఫరాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ...దివ్యాంగులైనప్పటికి సకలాంగులుగా వారు చేసిన ప్రదర్శనలు ఆహుతులను విపరీతంగా ఆకట్టుకున్నాయని అభినందించారు. బధిర విద్యార్థులు అన్ని కళలలో రాణించగలరని నిరూపించుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు వారిలో పెంపొందించి చక్కని భావి పౌరులుగా తీర్చిదిద్దాలనే తన కల సాకారం చేసినందుకు విద్యార్థులకు, వారికి తోడ్పడిన ఉపాధ్యాయులను ఆయన అభినందిచారు. అంతకు ముందు ఉమ్మర్ ఖాన్ సతీమణి మాట్లాడుతూ.. పిల్లలు మంచిగా చదివి ప్రయోజ 'కలుగా స్థిరపడి నప్పుడే వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయలు ఎంతో సంతోషిస్తారని తెలిపారు. జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ బి.మధుకుమార్ మాట్లా డుతూ.. సెల్ ఫోన్ వల్ల కలుగు నష్టాలు గురించి తెలియజేశారు. సెల్‌ఫోన్ ను కేవలం చదువుకు సంబంధించిన విషయాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో అంజయ్య , శశిధర్ లు మాట్లాడారు. విద్యార్థులను మంచి క్రమ శిక్షణతో ఉంచడం వల్ల విద్యా ర్థులు ఎక్కడైన వారి జీవితంలో ముందుకు పోగలరన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'LE I ADDL. SENIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
O.S.NO. 89 2023

Between :
1. Smt. Ambaru Narsamma, W/o. Late A. Hanumaiah, Aged about 60 years, Occ: Housewife. 2. Ambaru Laxmi Rajyam, D/o. Late A. Hanumaiah, Aged about 47 years. Plaintiff Nos. 1 & 2 are R/o. H.No. 1-67, S.C. Colony, Singavaram, Vatsavai, Krishna District, A.P. 3. Sri. Amburu Rama Krishna Prasad, S/o. Late A. Hanumaiah, Aged about 43 years. 4. Sri.Amburu Srinivas Prasad, S/o. Late A. Hanumaiah, Aged about 26 years. Plaintiff Nos. 3 & 4 are R/o. H.No.8-2-80/29, Chinthalakunta, L.B.Nagar, Ranga Reddy District ...Plaintiffs

A N D

1. The Tahsildar, Hayath Nagar Mandal, Hayath Nagar, Reddy District.
2. All concerned ..Defendants

Whereas my clients filed the above OS to declare them as Legal Heirs of Late Amburu Hanumaiah who died on 17-12-2020 in respect of the Suit Schedule Property bearing Plot No.5 (Southern-Eastern Part) in Block No.3, Admeasuring 393.33 sq.yards or 328.86 sq.mtrs, in Sy.No. 96/1/A, situated at Auto Nagar of Bagh Hayath Nagar Village, Hayath Nagar (M), Ranga Reddy District bounded by NORTH : H.No.4-10-20 on Plot No.5 (North-Eastern Part) allotted to Second Party, SOUTH : 40 Feet Wide Road, EAST : 80 Feet Wide Road, WEST : Plot No.5 (Western Part) belongs to M/s. Navata Road Transport and the matter is posted for objections / claims of anybody concern, if any. Hence, if anybody is / are having any objections / claims they may appear before the above said court on 12-04-2023 at 10.30 AM, either in person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT//
B. KRISHNA
G. NARESH KUMAR
Advocates
Off: 9-3-233, G. NARESH KUMAR
Champapet, Advocates Vyshali Nagar post, Hyderabad – 500 079. .
Cell : 98483 73881 & 98483

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL ADGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 1726 of 2021

Between:
MS. Arham Creations .....Plantiff
AND
MS. Sankalpan Infrastructure Pvt Ltd and others .....Defendants
To
1. M's Sankalpan Infrastructure Pvt Ltd. Represented by its Managing Director Kshitij Vijay Limaye, Having its office at H.No.4, 120/A, Prem Nagar, Serlingampally. Hyderabad, Ranga Reddy. Telangana-500046 ,Also At: 304 Sentinel Hiranandani Business Park, Hiranandani Gardens Powai, Mumbai, Maharastra-400076.
2. Kshitij Vijay Limaye, Director of M/s Sankalpan Infrastructure Pvt. Ltd. Having its office at H.No.4.120/A, Prem Nagar,Serlingampally, Hyderabad, Ranga Reddy, Telangana-500046. Also At: 304 Sentinel Hiranandani Business Park,Hiranandani Gardens Powai,Mumbai, Maharastra-400076.
3. Santosh Dinkar Tamkar,Director of M/s Sankalpan Infrstructure Pvt. Ltd.Having its office at H.No.4,120/A, Prem Nagar, Serlingampally, Hyderabad, Ranga Reddy, Telangana-500046.Also At: 304 Sentinel Hiranandani Business Park,Hiranandani Gardens Powai, Mumbai, Maharastra-400076.

Please take notice that the above said O.S. has been filed by the Plaintiff' seeking Recovery of amount. The Hon'ble Court has posted the above said matter on 17.03.2023 for your appearance, if any. Please appear at 10:30 A.M. before the above mentioned court on 17.03.2023 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/-Ashish Samat - Advocate
Plot No.6, H.No.1-8-91/14 First Floor, Above Dr. Mahesh's Office, Jawahar Nagar, PG Road, Secunderabad 500009
Ph+919885085951

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE cum II ADDL METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S. No. 66 OF 2023

Between:
SMT. PUNNA SATYAMMA & OTHERS .....PLAINTIFFS
AND
1. The Tahsildar, Keesara Mandal
2. All Concerned ...DEFENDANTS

To,
WHOMSOEVER IT MAY CONCERN,
Whereas the petitioner above has filed the Suit for Declaration to declare as the legal heirs of Late Punna Muthyalu @ P. Muthyalu who died on 30.06.2006. Anyone having any objection has to appear either in person or through pleader with defence if any on 10.03.2023 at 10.30 A.M on the said date before this Hon'ble court failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

//BY ORDER OF THE HON'BLE COURT//
P.V. SHRINIVASAN,
K. VAISHALI
ADVOCATES
207 & 208, Aditya Towers, Vinayak Nagar, Neredmet, Secunderabad 500056

IN THE COURT OF THE HONREBLE XI Junior Civil Judge, City civil court AT: Secunderabad
OS NO 656 of 2022

Between:
INDIRA R K & 3 Others .....plaintiffs
And
THE Thasildar Marredpally Mandal, and All Concerned .....defendants

plaintiffs filed above suit for Declaration of Legal heirs in respect of Deceased person Late Ramesh kesarker s/o Damoder kesarker if any person/ persons having any obligations for Declaration of legal heirs, may appear before Honurble XI Junior Civil Judge at Secunderabad on 07th March 2023.in person or through Advocate . Failing which the matter will decided Exparty.

// By order of the court//
M B SANTOSH kumar
Advocate for plaintiffs
HNO,3-41-1, ASHWININAGAR COLONY West Marredpally Secunderabad 500026.
Cell no 939 135 8882

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 1727 of 2021

Between:
M/S. Arham Creations .....Plaintiff
AND
M/S, Design Matrix and others ......Defendants
To,
1. M/s. Design Matrix, A Proprietorship, Represented by Mr. Surender Bhoria, Having its office at 16-2-835/E/1 to 6, Flat No. 108, Green View Apartments, Zaroor Bagh, Saidabad, Hyderabad-500059.
2. Mr., Surendar Choria Proprietor of M/s. Design Matrix,Having its office at 16-2-835/E/1 to 6,Flat No. 108, Green View Apartments,Zaroor Bagh, Saidabad, Hyderabad-500059.

Please take notice that the above said O.S. has been filed by the Plaintiff seeking Recovery of Amount. The Hon'ble Court has posted the above said matter on 17.03.2023 for your appearance, if any Please appear at 10:30 A.M. before the above mentioned court on 17.03.2023 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/-Ashish Samat - Advocate
Plot No.6, H.No.1-8-91/14 First Floor, Above Dr. Mahesh's Office, Jawahar Nagar, PG Road, Secunderabad 500009
Ph+919885085951

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE -cum-R.R.DIST. AT L.B.NAGAR
O.S.No. 717 of 2022

Between:-
Siddheshwara Chary ...... Plaintiff
A N D
1. Kamala Shankar Rao
2. Kamala Deepak ...... Defendants
To
1. Kamala Shankar Rao S/o K.V.Sayanna, Aged about 68 years, Occ : Retd.Employee, 2. Kamala Deepak S/o Kamala Shankar Rao, Aged about 37 years, Occ : Driver, Both are R/o H.No.993, Kalasiguda, Secunderabad.

Please take notice that the above named Plaintiff filed the above O.S. to declare the registered Sale Deed document No.3617 of 2020, Dt.11-06-2020 of Schedule of property, as Null & Void and the matter is posted to 29-03-2023 for your appearance, hence you are hereby required to appear before this Court on 29-03-2023 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of land bearing Sy.No.54, admeasuring 0-20 guntas, and Survey No.68, admeasuring 0-19 guntas, consist of open land, situated at Meerpet Village & Municipal Corporation, Balapur (M), R.R.district, bounded by :- North : Neighbour Plot, South : 25 feet road, East : 25 feet road, West : Neighbour Plot,

// By order of the Court //
M/s. K. PRABHAKAR, MA., LL.B., K. SANDEEP KUMAR, MBA, LLB
Advocates
H.No.8-15-18, Plot No.22, Sma Nilayam, Sri Ram Nagr Colony, LB Nagar, Hyderabad.
Cell :8074888102.

IN THE COURT OF HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
O. S. No. 124 OF 2023

BETWEEN:
Korvi Narsing Rao and others ...Plaintiffs
A N D
The Tahsildar Quthbullapur and another ... Defendants

TO,
ALL CONCERN
The Plaintiffs filed the above suit seeking the Declaration to Declare the Plaintiffs as the legal heirs of the deceased KORVI YADAMMA, before the Hon'ble I ADDL.JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKJGIRI DISTRICT, AT: MALKAJGIRI IN O.S.NO.124 OF 2023 and the same is posted on 13.04.2023 at 10.30 AM for any objections from all the concerned. That in case of no objections received before the above said Hon'ble court, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
V.BAPI REDDY
Advocate
3-72,Godumakunta, Keesara,Medchal-Malkjgiri District
9505778778

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. DISTRICT JUDGE AT : BHONGIR
AS.NO.21 OF 2020

Between:
Jitta Raji Reddy .....Petitioner/Appellant
AND
Pannala Venkatram Reddy .....Respondent/Respondent

NOTICE

To,
Pannala Venkatram Reddy S/o. Laxmina rsimha Reddy, R/o.H.No.1-2-384/1, Doma lguda, Hyd.

Please take notice that the above named petitioner/Appellant filed the above IA for Sestraining the Respondent form alienating, transferring, mortgaging the petition schedule property to any third party and the said case posted to 15.03.2023 for appearance of Respondent No.1, Inspite of this notice if you the above named Respondent No.1 fails to appear before the above mentioned court on 15.03.2023 at 10.30 am. either in person (ox) through an advoate you will be set exparte and the Hon'ble court will be passed appropriate Order's.

// BY ORDER OF THE COURT //
Sd/-
CH.NARENDRA PRASAD
P.SREEDHAR,I.KISTAIAH,
N.MAHENDRA
Advocates, Bhongir.
Cell:9247121003.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri Maddela Venu S/o Maddela Rajaiah Goud** Aged about 49 years R/o H-No:- 3-31, Quthbullapur, IDA Jeedimetla, Hyderabad-55 has approached M/s Shriram Finance Ltd , Attapur Branch, Hyderabad for depositing his title deeds by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount.If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to Sri Maddela Venu S/o Maddela Rajaiah Goud and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of 4-3-31 (middle portion), with a plinth area of 1026.0 Sq.ft (RCC) admeasuring 118.33 Sq.yds equivalent to 98.92 Sq.mtrs (Covered under Ward No-4 & Block No-3) Situated at Garamaknatam, limits of Quthbullapur (Village & Mandal), Medchal-Malakjgiri District and Bounded as Follows:-North : Part of H-No:- 03-031 South : Part of H-No:- 03-031, East : 8"ft Common Passage & H-No:- 03-032 West : H-No:- 03-030

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Dt:- 28-02-2023 Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 1972 of 2021

Between:
M/S Arham Creations .....Plaintiff
AND
M/S. At Ease and others ...Defendants
To,
1. M/S At Ease
A Proprietorship,Represented by Mrs. Manju,Having its office at Flat No. 101, Plot No. 474,Manju Infra Avenues, Street No.10,Kakateeya Hills, Madhapur, Hyderabad-500081.
2.Mrs. Manju,
Proprietor of M/S At Ease
Having its Office at Flat No. 101, Plot No. 474,Manju Infra Avenues, Street No.10, Kakateeya Hills, Madhapur, Hyderabad-500081.

Please take notice that the above said O.S. has been filed by the Plaintiff seeking Recovery of amount. The Hon'ble Court has posted the above said matter on 17.03.2023 for your appearance, if any. Please appear at 10:30 A.M. before the above mentioned court on 17.02.2023 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/-Ashish Samat - Advocate
Plot No.6, H.No.1-8-91/14 First Floor, Above Dr. Mahesh's Office, Jawahar Nagar, PG Road, Secunderabad 500009
Ph+919885085951

IN THE COURT OF THE HON'BLE 1st ADDL. DISTRICT JUDGE AT : BHONGIR
AS.NO.22 OF 2020

Between:
Jitta Malla Reddy .....Petitioner/Appellant
AND
Pannala Venkatram Reddy .....Respondent/Respondent

NOTICE

To,
Pannala Venkatram Reddy S/o. Laxmina rsimha Reddy, R/o.H.No.1-2-384/1, Doma lguda, Hyd.

Please take notice that the above named petitioner/Appellant filed the above IA for Sestraining the Respondent form alienating, transferring, mortgaging the petition schedule property to any third party and the said case posted to 15.03.2023 for appearance of Respondent No.1, Inspite of this notice if you the above named Respondent No.1 fails to appear before the above mentioned court on 15.03.2023 at 10.30 am. either in person (ox) through an advoate you will be set exparte and the Hon'ble court will be passed appropriate Order's.

// BY ORDER OF THE COURT //
Sd/-
CH.NARENDRA PRASAD
P.SREEDHAR,I.KISTAIAH,
N.MAHENDRA
Advocates, Bhongir.
Cell:9247121003.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Manthena Sruthi, W/.o. M.Upendra Varma Raju,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the house bearing No.5-5-28/6, (PTIN No.1000006868), on Plot No.13 & 16, admeasuring 300 Sq.yards or 250.8 Sq.mtrs, with built up area 200 Sft With ACC, in Survey No.57, 58 & 59 parts, Situated at Boduppal Village, under Boduppal Municipal corporation, Medipally Mandal, Medchal Malkajgiri District and Bounded as follows:
NORTH 30' Wide Road,SOUTH 25' Wide Road, EAST Plot No.14 & 15
WEST 30' Road
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
ADVOCATE
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn,East Kalyanpur, Uppal,Hyderabad - 500 039
Cell: 9948104019

ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని వై.రమేష్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రి ఖర్చుల కోసం బీఆర్ఎస్ నాయకులు సిరూర్ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు మంజూరు అయ్యాయని, సంబంధించిన ఎల్‌ఓసిని మంత్రి సబితా ఇంద్రారెడ్డి రమేష్ తమ్ముడు సాయిలుకు అందజేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, బాల్‌రాజ్ రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ బీఆర్ఎస్ నాయకులు సిరూర్ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం విషయంలో రాజీపడొద్దు

మేయర్ సామల బుచ్చిరెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం నాడు మేయర్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీలత, ఎస్ఐ జాన్ పాల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి

- నేరాల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన రాచకొండ సీపీ డి.ఎస్.చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు, వృద్ధుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని, వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సీపీ దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి, పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో పలు సూచనలు, సలహాలను అందిస్తున్నారు. ఇదే తరహాలో బుధవారం భువనగిరి జోన్‌లో నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశంలో పోలీస్ అధికారులతో సీపీ మాట్లాడారు. ముఖ్యంగా కమిషనరేట్ పరిధిలో నేరాల గ్రాఫ్‌ను తగ్గించాలన్నారు. నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. బాధితులు, ఫిర్యాదుదారులు స్టేషన్‌కు వస్తే వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. బాధితుల సమస్యలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో అవసరమైన మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వద్ధులు, మహిళలపై నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలన్నారు. భూ కబ్జాదారులు, హైవే దిగ్బంధం చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జోన్‌లోని అధికారులతో ఆయా స్టేషన్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, ఏసీపీలు ఎస్.వెంకట్ రెడ్డి, కే.నర్సింహా రెడ్డి, సైదులు, ఎన్.ఉదయ్ రెడ్డితోపాటు భువనగిరి జోన్ సీఐలు, ఎస్.హెచ్.ఓలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు అంతర్జాతీయ గుర్తింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక బాధ్యతగా సేవలు అందిస్తున్న వివిధ రంగాల ప్రముఖులకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కేంద్ర సాంస్కృతిక శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ, కళ, కలయిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం దుబాయ్‌లో జరిగిన కళ 10వ వార్షికోత్సవ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వంద మంది కళాకారులు, పలువురు సమాజ సేవకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్య ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ పత్రిక నడిపించడం కత్తి మీద సాము చేయడమే అని, సంస్కృతి సంప్రదాయాల వార్తలతో పదేండ్లుగా నిరాటంకంగా నిర్వహించి ప్రపంచ తెలుగు వారి హృదయాలను గెలుచుకోవడం అభినందనీయం అన్నారు. సెల్ హెల్త్ ఎండీ చింతా రవికుమార్, భువనేశ్వరి గ్రూప్ సీఈఓ రెడ్డి ఆనంద నరసింహ స్వామిలను ప్రత్యేకంగా సత్కరించి కళ అంతర్జాతీయ గౌరవ పురస్కారంతో అభినందించారు.

చింతా రవికుమార్ రెడ్డి, ఆనంద నరసింహ స్వామి ఇరువురిలో ఒకరు వైద్య రంగంలో మరొకరు రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నప్పటికీ సమాజానికి విశేష సేవలు అందిస్తూ ఎందరికో స్ఫూర్తిని అందిస్తున్నారని, అందుకే దుబాయ్‌లో అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవించినట్టు ఉత్సవాల కమిటీ చైర్మెన్ డాక్టర్ మహ్మద్ రఫీ తెలిపారు. ఈ వేడుకలో నట కిరీటి, హీరో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, పూర్వ ఎంపీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, తోట రామ్ కుమార్, ప్రపంచ తెలుగు సమాఖ్య మిడిల్ ఈస్ట్ అధ్యక్షులు రావెల రమేష్, కలయిక ఫౌండేషన్ చైర్మెన్ చేరాల నారాయణ, గాన గంధర్వ ఘంటసాల కోడలు ఘంటసాల పార్వతి రవి తదితరులు పాల్గొన్నారు.

గడువు తేదీని మారుస్తూ ఘరానా మోసం

- బోడుప్పల్ గోదాం కేంద్రంగా నకిలీ వ్యాపారం
- నిత్యావసర వస్తువుల అమ్మకాల్లో కక్కుర్తికి పాల్పడుతున్న ముఠా అరెస్టు
- 10లక్షల విలువైన సరుకులు స్వాధీనం



నవతెలంగాణ-బోడుప్పల్

కరోనా సమయంలో వాడకుండా గడువు ముగిసిన నిత్యావసర వస్తువులకు నకిలీ గడువు తేదీలను మారుస్తూ మార్కెట్‌లో వస్తువులను విక్రయిస్తున్న ఘరానా ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పీఎస్‌లో చోటు చేసుకుంది. బుధవారం నాడు మేడిపల్లి పీఎస్ లో రాచకొండ డీసీపీ ధారవత్ జానకి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రేటర్ హైదరాబాదు నగరంలోని బేగంబజార్‌కు చెందిన అంబాలాల్ జైన్, కమలైజైన్ అన్నదమ్ములు. వీరిద్దరూ అరిహంత్ ఎంటర్ ప్రైజెస్ పేరుతో సంస్థ నిర్వహిస్తున్నారు. నగరంలోని బేగం బజార్‌లోని వివిధ షాపుల్లో గడువు ముగిసిన చాక్లెట్, తినుబండారాలు, బిస్కట్లు, శానిటరీ ప్యాడ్స్, మహిళలు వాడే ఉపయోగించే సౌందర్య సాధనాలు ఇంకా రోజువారీగా ఇంట్లో ఉపయోగించే వస్తువులను తీసుకువచ్చి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రెడ్డీస్ కాలనీలో అద్దెకు తీసుకున్న గోదాంకు తరలించి కాలం చెల్లిన ఉత్పత్తులకు గంటల గడువు తేదిని పొడిగించి కొత్త లేబుల్స్, స్టాంపులు తయారు చేసి వాటికి అతికించి మరలా దుకాణాలకు తరలించి విక్రయించడం మొదలుపెట్టారు. ముఖ్యంగా చిన్నారులు తినే తినుబండారాలు, బిస్కెట్లు, సబ్బులు, పర్ఫ్యూమ్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్వోటీ సీఐ రాములు బృందం మేడిపల్లి పోలీసులు సంయుక్తంగా సదరు గోడౌన్ పై దాడిచేసి అందులో ఉన్న వస్తువులను పరిశీలించి నకిలీ స్టిక్కర్లు,లేబుల్స్, ఇతర స్టాంపులు స్వాధీనం చేసుకుని రూ.10 లక్షల విలువైన సామగ్రి స్వాధీనం చేసుకుని ,సదరు దుకాణాన్ని సీజ్ చేశారు.గోడౌన్‌లోని లేబుల్స్, కంప్యూటర్ హర్డ్ డిస్కు,చాక్లెట్, డ్రై ఫ్రూట్స్ స్వాధీనం చేసుకుని గోదాములో పనిచేసే బోరా నరేశ్, షేక్ అబ్దుల్ రెహమాన్,పింప్లె ఉమాకాంత్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 3 మొబైల్,2 కంప్యూటర్లు, 12 స్టాంపులు, 322 లేబుల్ స్టికర్లు లను స్వాధీన పరచుకున్నామని తెలిపారు. ప్రజలు కొనుగోలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు పరిశీలించిన కొనుగోలు చేయాలని కోరారు. ఇలాంటి చర్యలు మరోసారి పూనారవృతం అయితే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటి డీసీపీ ఆర్ గిరిధర్, మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవర్ధన గిరి, ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ ఏ.రాములు, సబ్ ఇన్‌స్పెక్టర్ జీ. రఘురాముడు, వాసుదేవ్, కె.కిష్టయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి విజయకుమార్‌కు ఎస్ఎల్‌టీఏ టీఎస్ మద్దతు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వతంత్ర అభ్యర్థి మేధావి, విద్యావేత్త, ప్రొఫెసర్, అపార పాలనుభవం కలిగివున్న విశ్రాంత అధికారి శివార్చక విజయ కుమార్‌కు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్ఎల్‌టీఏ టీఎస్) మద్దతు ప్రకటించింది. ఈ మేరకు బుధవారం బోడుప్పల్ లోని ఆ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని 9 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు ఆయనకు మద్దతును అంగీకరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. భాషా పండితులు, ప్రతినిధులుగా, బాధ్యులుగా మనకర్తవ్యాన్ని నిర్వర్తించే క్రమంలో వారి మోసానికి ప్రతిఘటన అవసరం అనే భావనను సమావేశంలో బాధ్యులు వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌టీఏ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చక్రవర్తుల శ్రీనివాస్, కర్రెం గౌరిశంకర్ రావు మాట్లాడుతూ శివార్చక విజయకుమార్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు ఎండీ బషీర్, అనిల్, సురేంద్రనాథ్, రాజ్ గోపాల్, భ్యాగమ్మ, మాధవీ లత, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

గుండె సమస్యతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సాయం



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రశాంత్ నగర్ నివాసం ఉంటున్న మహిళ(జయమ్మ) గత కొన్నిరోజులుగా గుండె జబ్బు సమస్యతో బాధపడుతుందని తెలుసుకున్న 35వ డివిజన్ కార్పొరేటర్ జిల్లా సౌందర్య విజయ్ ఆసుపత్రి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు. బుధవారం జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదించారు. బుధవారం జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా రూ 35000 అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నా ఆయుష్మాన్ ట్రస్ట్ నుండి గుండె జబ్బు సమస్యతో బాధపడుతున్న జయమ్మకు ఆర్థిక సహాయం రూ 30000 అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మతో అడుగుతో అనే కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు పెళ్లిలకు పుస్తె మెట్టెలు ఇతర అవసరాలకు సహాయం ఆర్థికంగాను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, నాయకులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ పోలీసులకు చిక్కిన చైన్‌స్నాచర్లు



- చోరీ సమయంలో దుస్తువులు, వాహనాలు మారుస్తారు
- డీసీపీ సాయి శ్రీ
- నేరస్తులు ఎప్పటికైనా పోలీసులకు చిక్కి తీరుతారు

నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణలో నేరాల కట్టడికి ప్రభుత్వం, నూతన టెక్నాలజీని తయారు చేయడంతో దేశంలో ఎక్కడా దొరకని నేరస్తులు రాచకొండ కమిషనరేట్ పరిధిలో తప్పకుండా చిక్కుతారని ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ స్పష్టం చేశారు. బుధవారం ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరస్తుల వివరాలు వెల్లడించారు. గత నెల 24న, 27న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదీలలో జరిగిన చైన్ స్నాచింగ్ లను,28న నాగోల్ బండ్లగూడ వద్ద ఒంటరి మహిళపై ఉన్న చైన్ స్నాచింగ్ కు యత్నించి ఫోన్ ఎత్తుకెళ్లిన వారిని ఎట్టకేలకు హయత్ నగర్ పోలీసులు హయత్ నగర్ బొమ్మల గుడి వద్ద బుధవారం అదుపులోకి తీసుకున్నారు. హయత్ నగర్ ఎల్లారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న భనావత్ బాలాజీ నాయక్,ఫిరోజ్ గూడ లో నివాసం ఉంటున్న చిత్తూరి రాజ్ కిరణ్ అలియాస్ కిరణ్‌లు కరోనా సమయంలో ఓల క్యాబ్ నడిపే సమయంలో స్నేహితులు గా మారారు. బాలాజీ అప్పుల్లో కురుకుపోవడంతో సులభంగా డబ్బు సంపాదన కోసం చైన్ స్నాచింగ్‌లు చేద్దామని భావించి ద్విచక్ర వాహనాలు అద్దెకు తీసుకుని ముఖానికి మాస్కులు ధరించి చోరీ సమయంలో ఒకటి చేశాక మరో రకం దుస్తువులు ధరించి పోలీసులకు చిక్కకుండా చోరీలు చేసేవారు. వారి వద్ద నుండి 7గ్రాముల బంగారు పుస్తెలు, 3 కత్తులు, 3 ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో వనస్థలిపురం, ఎల్బీనగర్ ఏసీపీలు పురుషోత్తం రెడ్డి,శ్రీధర్ రెడ్డి, హయత్ నగర్, ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్‌లు వెంకటేశ్వర్లు, అంజి రెడ్డి, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్, ఎస్ఐ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతున్నది

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్ విఠల్



నవతెలంగాణ-ఎల్బీనగర్

రాష్ట్రంలో అభివృద్ధి మరిచి అవినీతి పాలనను కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంను గద్దె దించాలని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి సీహెచ్ విఠల్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని బ్యాంక్ కాలనీలో ఏర్పాటుచేసిన శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కిందిస్థాయి నుంచి పేద వర్గాలు మధ్యతరగతి వర్గాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ బతుకు పోరాటం చేయాల్సిన పరిస్థితి టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. స్కాములు తప్ప స్కీముల ఇంప్లిమెంటేషన్ రాష్ట్రంలో లేకుండా పోయిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటికీ 106 కార్నర్ మీటింగ్‌లు పూర్తి చేశామని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షులు విజయ్ భాస్కర్ , వీరేశం గుప్తా , మల్కాజ్గిరి కుమార్ , కాకి గాంధర్ గౌడ్ , కృష్ణమ రాజు , భోస్లే శ్రీనివాస్ హరి ప్రసాద్ , కిరణ్ కుమార్ , జగదీష్ రాహుల్ , ప్రవీణ్ గౌడ్, పవన్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రీతి ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

టీపీసీసీ డెలిగేట్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

గిరిజన మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణమని టీపీసీసీ డెలిగేట్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. వైద్య విద్యార్థిని ప్రీతిని వేధించిన పీజీ విద్యార్థి సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్‌లో ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జక్కిడి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...గిరిజన బిడ్డ మెడిసిన్ చదివే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. ర్యాగింగ్ వేధింపుల గురించి కాలేజ్ యాజమాన్యానికి ఎన్నిసార్లు విద్యార్థినీలు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని తెలిసిందన్నారు. విద్యార్థినులను వేధిస్తున్న వారిని ముందే గుర్తించి కఠిన చర్యలు తీసుకొని ఉంటే, ప్రతిభావంతురాలైన ప్రీతి వంటి వైద్య విద్యార్థిని ఆత్మహత్య చేసుకొని ఉండేది కాదని జక్కిడి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ ప్రీతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి నష్టపరిహారాన్ని అందజేయాలని, బాధిత, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కాలేజీలలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని అమలు చేయాలని జక్కిడి ప్రభాకర్ రెడ్డి కోరారు .

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్య పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

లాబ్స్ అండ్ పబ్లిక్ సెక్టార్ క్లస్టర్ (సీఐటీయూ) కమిటీ ఆధ్వర్యంలో డీ.ఆర్.డి.ఎల్, డి.ఎం. ఆర్.ఎల్, డి.ఎల్. ఆర్.ఎల్, బి.డిఎల్, మీదని, ఈ.ఎం.యు, తదితర కేంద్రం ప్రభుత్వ రంగసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందచేశారు. బుధవారం ఈ కార్యక్రమం సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.శ్రవణ్ కుమార్,క్లస్టర్ కన్వీనర్ ఎస్.కిషన్, పి.మురళి, రాజ్ కుమార్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటు పనిచేస్తున్నారు. ముఖ్యంగా వర్క్ఆడర్ తక్కువ కార్మికులకు వచ్చిందని కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తు న్నారు. దానివల్ల వారి బ్రతుకులు రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల కాంట్రాక్టు ఉద్యోగులకు బోనస్ చట్టప్రకారం ఇవ్వని పరిస్థితి ఉంది. కార్మికుల శ్రమని కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారు. 58 సంవత్సరాలకే రిటైర్డ్ చేసి కార్మికులను పని నుండి తొలగిస్తున్నారు. కార్మికులు రెండు సంవత్సరాల పనిని కోల్పోతున్నారు. కావునచట్ట బద్ధంగా వారిని రిటైర్డ్ చేయాలి. వారికి గ్రాడ్యుటీ అమలు చేయాలని, కనీస వేతనాలు 26వేలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్లతో విద్యార్థుల్లో పరిశోధనల పట్ల ఆసక్తి పెరుగుతుంది

మేయర్ జక్క వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

సైన్స్ ఫెయిర్‌లతో విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్యభట్ట స్కూల్ నందు నిర్వహించిన "సైన్స్ ఫెస్ట్" కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించిన నమూనాలను వీక్షించి వారి ప్రతిభను ప్రశంసించారు. తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి పాటుపడేలా కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుర్ర శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సరూర్‌నగర్

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం సరూర్‌నగర్ డివిజన్ కార్యాలయం ముందు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ వేతన సవరణ జాప్యాన్ని నిరసిస్తూ, విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో 5వ రోజు భోజన విరామ సమయంలో సరూర్ నగర్ డివిజన్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు. వేతన సవరణ వేంటనే చేయాలనీ లేనిచో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పెద్ద ఎత్తున సరూర్ నగర్ డివిజన్ ఉద్యోగులు , వివిధ అసోసియేషన్ , యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు చేయించాలని వినతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్‌లో రానున్న రంజాన్ పండుగ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయించాలని కోరుతూ బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో జల్‌పల్లి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ శంశొద్దిన్ ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీల సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో మజీద్‌ల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా చేయించాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయటం, తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు రహఫ్, హహ్మద్ ఖాన్, తదితరులు ఉన్నారు.

బడంగ్‌పేట్ ఏబీసీసీ కార్యదర్శి బోస్ రాజుని బుధవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సిహ్మతోపాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి చర్చించటం జరిగిందని తెలిపారు.



-నవతెలంగాణ,బడంగ్‌పేట్

నవతెలంగాణ
హైదరాబాద్
5
గురువారం 02 మార్చి 2023

మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

నవతెలంగాణ-ఓయూ



ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనవలసిందిగా విద్యా శాఖ మంత్రిని పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి ప్రొ. చంద్రు నాయక్ బుధవారం ఆహ్వానం అందజేశారు. పొలిటికల్ సైన్స్ హెడ్ ప్రొఫెసర్ చంద్ర నాయక్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఈ నెలలో జరగబోయే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు రావాల్సిందిగా ఆహ్వానం పలికి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆచార్యులు కష్ణ కుమార్, చలమల్ల వెంకటేశ్వర్లు, రీసెర్చ్ స్కాలర్ కొర్ర ఈశ్వర్ లాల్ పాల్గొన్నారు.

ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీల పెంపు

నవతెలంగాణ - అడిక్ మెట్



ఎంపీ ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో మేస్ చార్జీలు పెంపు అని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మెస్ చార్జీలు పెంచాలని కృష్ణయ్య నేతత్వంలో మంత్రులకు ఎన్నో వినతి పత్రాలు సమర్పించామని, ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం 25 శాతానికి పైగా డైట్ చార్జీలు పెంచిందన్నారు 3-7వ తరగతి 1200, 8-10వ తరగతి 1400, ఇంటర్ 1875 రూపాయల డైట్ చార్జీల పెంపు హర్షణీయమని అన్నారు.

మొదలైన పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు

నవ తెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్డీ ఇంటర్వ్యూలు బుధవారం నుండి ప్రారంభించారు.ఈ నెల 10 వరకు ఈ ఇంటర్వ్యూలు సంబంధిత డీన్స్ కార్యాలయల్లో నిర్వహించనున్నారు. మరొక వైపు పీహెచ్డీ ఆశావహులు పీహెచ్డీ ఇంటర్వ్యూ లు నిలిపివేయాలని ఉద్యమిస్తున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలైన డీ.ఆర్.డీ.ఎల్, డీ.ఎం.ఆర్.ఎల్, డీ.ఎల్.ఆర్.ఎల్, బీ.డీ ఎల్, మిదాని, ఈ.ఎం.యు తదితర సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.శ్రవణ్ కుమార్, క్లస్టర్ కన్వీనర్ ఎస్.కిషన్, పి.మురళి, రాజ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. లాబ్స్ అండ్ పబ్లిక్ సెక్టార్ క్లస్టర్(సీఐటీయూ) కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు మెమోరుండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటు పని చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వర్క్ ఆడర్ తక్కువ కార్మికులకు వచ్చిందని కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తున్నారున్నారు దానివల్ల వారి బతుకులు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల కాంట్రాక్టు ఉద్యోగులకు బోనస్ చట్టపకారం ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లు దోపిడీ చేస్తున్నారన్నారు. 58 సంవత్సరాలకే రిటైర్డ్ చేసి కార్మికులను పని నుంచి తొలగిస్తున్నారని దాంతో కార్మికులు రెండు సంవత్సరాల పనిని కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా కార్మికులను చట్టబద్ధంగా రిటైర్డ్ చేయాలని, వారికి గ్రాడ్యుటీ అమలు చేయాలని, కనీస వేతనాలు రూ. 26వేలకు పెంచాలని కోరారు.

6న సెట్విన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ -హైదరాబాద్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో నగరంలోని పబ్లిక్ గార్డెన్‌లోని తెలుగు లలితకళా తోరణంలో మార్చి 6న మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చబోతున్నట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాలరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మార్చి 3న బ్యూటీషియన్, 4న ఫ్యాషన్ డిజైనింగ్ అంశాల్లో సెట్విన్ శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు పోటీలుం టాయని, సెంటర్స్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన అభ్యర్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. బ్లౌస్ డిజైనింగ్, డ్రెస్ మేకింగ్, జర్గోజీ, బ్రైడల్ మేకప్, హైయిర్ స్టైల్, మెహిందీ డిజైనింగ్లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి మార్చి 6న తెలుగు లలితకళాతోరణంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో అతిథుల చేతులమీదుగా బహుమతులు అందించడం జరుగుతుందని వివరించారు.



కార్యశాల మొదటి దశ ఆరంభం

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రభుత్వ సిటీ కళాశాల ఆంగ్ల శాఖ అనువాద ప్రక్రియ మీద నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల బుధవారం మొదటి దశ ఆరంభమైంది. తెలంగాణా ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యశాల అధ్యక్షునిగా కళాశాల ప్రాచార్యులు ఆచార్య బాల భాస్కర్, ముఖ్య అతిథిగా డాక్టర్ మామిడి హరికష్ణ, కార్యశాల కన్వీనర్ గా కే. శ్రీకాంత్ రెడ్డి వ్యవహరించారు. మొదటి సెషన్‌లో వాడ్రేవు చినవీర భద్రుడు అనువాద ప్రక్రియ సవాళ్లు, పరిష్కారాలు అనే అంశంపై విస్తతంగా చర్చించారు. అనువాదకుడు మూలానికి విధేయంగా ఉండాలనీ, ప్రస్తుత సమాజంలో అనువాదకుల అవసరం చాలా ఉన్నదనీ పేర్కొన్నారు. వేణుగోపాల రావు ప్రసంగిస్తూ.. అనువాదంలో నాలుగు రకాలున్నాయనీ, మూలానికి విధేయంగా ఉండటం, స్వేచ్ఛానువాదం, అనుసరణీయ అనువాదం, అనుసజన అనువాదం అనీ, అనువాదానికి ఆసక్తితో చేయడం, అవసరం కోసం చేయడం అనే రెండు ప్రాతిపదికలుంటాయని తెలిపారు. అనంతరం జరిగిన సెషన్ లో డాక్టర్ ఆదిత్య కొర్రపాటి అనువాదానికి సంబంధించి కత్యాల ద్వారా అవగాహన కల్పించారు.

మంచినీటి ఎద్దడికి తావు లేకుండా చర్యలు తీసుకోండి

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్



నవతెలంగాణ-అడిక్‌మెట్

వేసవి కాలంలో మంచినీటి ఎద్దడికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ జలమండలి జీఎం రామకష్ణ ను బుధవారం కలిసి కోరారు. డివిజన్ లో మంచినీటి సరఫరా లోప్రెషర్ సమస్య, కలుషిత నీటి సరఫరా మళ్లీ అధికం అయిందన్నారు. ప్రజల ద్వారా, ప్రతి రోజు తమకు అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. సివరేజీ సమస్యలో డ్రయినేజీ ఓవర్ ఫ్లో కంప్లైంట్ పరిష్కరించిన తర్వాత సిబ్బంది వారం నుంచి 10 రోజులు గడుస్తున్నా మన్ హెూల్ నుంచి తీసిన సిల్ట్ (మట్టి వ్యర్థాలను) తొలగించడం లేదని, అన్నారు. పలు బస్తీలో సిల్ట్ నిల్వ ద్వారా దోమలు, దుర్వాసన తో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు జి. ఎం.,సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులు, సిబ్బందితో చర్చించి గాంధీనగర్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు. ఈ సమావేశంలో నగర యువ నాయకులు వినయ్ కుమార్, వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తిక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించిన కార్పొరేటర్.. పరిష్కరించిన అధికారులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్‌లో నెలకొన్న శివరేజి పొల్యూషన్ వాటర్ సమస్యను పరిష్కరించాలనిగత కొన్ని నెలలుగా పలుమార్లు వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్‌తో పాటు అధికారుల దృష్టికి కార్పొరేటర్ పీ విజయ రెడ్డి తీసుకురావడంతో సమస్యను పరిష్కరించారు. ఖైరతాబాద్ కల్లు కాంపౌండ్ వద్ద నుండి ఐమాక్స్ ఎదురుగా గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు నూతన సివరేజి లైన్ వేయాలని అధికారులు నిర్ణయించారు. బుధవారం నూతన పనులను ప్రారంభించిన సందర్భంగా వాటర్ వర్క్స్ అధికారులను విజయ రెడ్డి అభినందించారు.

'వేగం కన్నా ప్రాణం మిన్నా'

- బేగంపేట్ టీటీఐ ఏసీపీ జి.శంకర్ రాజు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



వేగం కన్నా ప్రాణం మిన్నా అని, ఎంత తొందరగా చేరుకున్నావన్నది ముఖ్యం కాదని, సురక్షితంగా చేరుకున్నామన్నదే ముఖ్యమని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఏసీపీ జి.శంకర్ రాజు అన్నారు. బుధవారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ హైస్కూల్‌లో నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిర్వహించారు. 'మైనర్ డ్రైవింగ్, స్టాప్ లైన్, రాంగ్ రూట్, ట్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్, ప్రస్తుతం జరుగుతున్న నేరాలు, చిన్న వయస్సు నుంచే క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయం వంటి తదితర' అంశాలపై 200 మంది విద్యార్థులు, స్కూల్ సిబ్బందికి ఏసీపీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షిత ప్రయాణాల కోసం ప్రతిఒక్కరూ భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాఠశాల స్థాయి నుంచే పాఠ్యాంశంగా బోధించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేని వారే ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నట్లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల సీసీ ఫుటేజీల ఆధారంగా తెలుస్తుందన్నారు రాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ ఎస్ఐ షేక్ షఫీ, ఏఎస్ఐ సుబ్బారావు, బేగంపేట్ టీటీఐ స్టాఫ్ ఎన్.వెంకట ప్రసాద్, నరసింహులు, స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ జె.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ జి.సత్యనారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్‌ను పరామర్శించిన వీహెచ్

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 ఎమ్మెల్యే కాలనీలోని సిటీ న్యూరో సెంటర్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న డి.శ్రీనివాస్‌ను సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి, హనుమంతరావు పరామర్శిం చారు. ఆయన ఆరోగ్యం పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు.

రోబోటిక్స్ ఎగ్జిబిషన్‌లో ఓయూ మోడల్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఓయూ



జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవాన్ని ఫిబ్రవరి 28న గచ్చిబౌలిలో నాలెడ్జి సిటిలో హైదరాబాద్‌లోని సోహం అకాడమీ ఇతర ఎంఎన్‌సీ కంపెనీలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి రోబోటిక్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఓయూ మోడల్ హైస్కూల్ విద్యార్థులు పి. దీపికి, ఎల్, చాముడేశ్వరీ, గైడ్ టీచర్ వై.శ్రీలతలు పాల్గొన్నారు. మొత్తం 80 పాఠశాలల నుంచి విద్యార్థులు వినూత్న ఆలోచనలతో రోబోటిక్స్‌ను రూపొందించి ప్రదర్శించారు. ఓయూ మోడల్ హైస్కూల్ విద్యార్థులు సేవ్ లైఫ్ యూజింగ్ జాయ్ స్టిక్ అనే రోబోను రూపొందించారు. ఈ రోబోను వినియోగించడం వల్ల ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద, జనసమర్థం ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేయాలి. అలాగే అంబులెన్స్‌కు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తుంది. దీనివల్ల ట్రాఫిక్‌లో అంబులెన్స్ ఎక్కడ ఉన్నదో, ఎలా దారి ఇవ్వాలో ఈ రోబో చేసే శబ్దం, అది వెదజల్లే కాంతి వల్ల వాహనదారులకు అర్థమౌతుంది. వారు వెంటనే దారి ఇవ్వడానికి వీలయ్యే ఆవిష్కరణలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి మోడల్ హైస్కూలో సోహం అకాడమీ వారి ప్రోత్సాహంతో విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణను ప్రవేశపెట్టినట్లు ఓయూ మోడల్ హైస్కూల్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్. పి.శంకర్ తెలిపారు. నూతన ఆవిష్కరణల్లో భాగం పంచుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను, ప్రధానోపధ్యాయురాలిని ఓయూ వీసీ ప్రొ. డి. రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మినారాయణ, ఎఎస్‌డీ ప్రొ. రెడ్యా నాయక్ ఓయూ బీ.ఎడ్. కళాశాల ప్రిన్సిపల్ రవీందర్‌నాథ్, కె. మూర్తి, హెడ్ ప్రొఫెసర్ రామకష్ణ, ప్రొఫెసర్ మణాళిని, అభినందించారు.



జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఇందిరా నగర్‌లో సీతారామాంజనేయ ఆలయంలో నూతన ధ్వజ స్తంభాన్ని కార్పొరేటర్ విజయా రెడ్డి స్థానికులతో కలిసి పూర్తి చేశారు

నవతెలంగాణ-బంజారాహిల్స్

డాక్టర్ పర్వేజ్‌కు అత్యుత్తమ జాతీయ అవార్డు..



నవతెలంగాణ-హైదరాబాద్

డాక్టర్ సయ్యద్ ఫాజిల్ హుస్సేన్ పర్వేజ్‌కు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా జర్నలిజంలో అత్యుత్తమ జాతీయ అవార్డును ప్రదానం చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మెన్ జస్టిస్ రంజనా ప్రసాద్ దేశాయ్ ఫిబ్రవరి 28న న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో డాక్టర్ పర్వేజ్‌కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పాతబస్తీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంతోషం వ్యక్తం చేశారు.

డాక్టర్ ప్రీతికి శ్రద్ధాంజలి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్.



ఇటీవల మృతి చెందిన డాక్టర్ ధరావత్ ప్రీతికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు నివాళులర్పించారు. అదేవిధంగా డాక్టర్ ప్రీతి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బడుగు సతీష్, నాయకులు జి అనంతలక్ష్మి ,రూప , కళావతి, జ్యోతి, మధు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకున్న కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా



కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలని డివిజన్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ కంటి పరీక్షలు చేసుకున్న అనంతరం కంటి వెలుగు పరీక్షల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేస్తారని, ఈ సదవకాశాన్ని డివిజన్ వాసులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు స్థానిక నాయకులు చంద్రమోహన్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన నిర్మాణ పనులకు నిధులు ఇవ్వండి

నవతెలంగాణ-బంజారా హిల్స్



పనులు త్వరితగతన పూర్తి చేయడానికి నిధులను విడుదల చేయాలని కోరుతూ ఖైరతాబాద్ జోనల్ కమీషనర్ రవి కిరణ్‌ను కార్పొరేటర్ వెంకటేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్, జవహర్ నగర్, ఫిల్మ్ నగర్ లోని వినాయక నగర్, బాలిరెడ్డి నగర్‌లోని కొత్త సీసీ రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని చెప్పారు.



డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు శేఖర్ చారి, పవన్, ఆర్‌పే వినోద్ కుమార్, ఇస్రియల్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మీర్‌పేట్ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ వారింటికి విచ్చేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, కిరణ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు ఏపీలో భారీ మహాసభలు

- బీసీ సంక్షేమ సంఘం

జాతీయ అధ్యక్షులు , ఎంపీ ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ - అడిక్ మెట్



పార్లమెంట్‌లో బీసీ బిల్లు చట్టసభల్లో 50% రిజర్వేషన్‌కై రాజమండ్రిలో ఈనెల 25న, విజయ వాడలో ఏప్రిల్ మొదటి వారంలో భారీ మహాసభలు నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం విద్యానగర్ బీసీ భవన్ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా బీసీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 18 ఎమ్మెల్సీ సీట్లలో 11 ఎమ్మెల్సీ సీట్లు బీసీలకు కేటాయించడం చరిత్రాత్మకమైన విషయం అన్నారు. దీనిని అన్ని రాజకీయ పార్టీలు ఆదర్శంగా తీసుకో వాలని కోరారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణన లో బీసీ కులగణన చేపట్టాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్ 34 శాతం నుంచి 52% పెంచాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ భద్రత కల్పిం చాలని కోరారు. బీసీ విద్యా ఉద్యోగ రిజర్వేషన్లపై క్రిమిలేయర్‌ను తొలగించాలని, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలిపారు. సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిల నియామకాలు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ పెట్టాలని కేంద్ర స్థాయిలో రెండు లక్షల కోట్లతో బీసీ సప్లై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ, జీలపల్లి అంజి, అనంతయ్య,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ ఇంచార్జ్ బోను దుర్గా నరేష్, రాజమండ్రి యువజన అధ్యక్షులు రాకేష్ రాముడు, జాతీయ కార్యదర్శి అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలతో పాటించాలని అందుకు బాధ్యత అధికారుల పైన సంబంధించిన కాంట్రాక్టర్ పైన ఉందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ మేరకు బుధవారం అంబర్ పేట డివిజన్ ఎంసిహెచ్ కాలనీ లో రూ. 4 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న డ్రయినేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని, నూతన డ్రయినేజీ వ్యవస్థ ద్వారా శాశ్వత సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ఏఈ మాజీద్,వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్,దుర్గ,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థలకు కఠిన మార్గదర్శకాలు రూపొందించాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్



కార్పొరేట్ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన మార్గదర్శకాలు రూపొందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ కోరారు. బుధవారం విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ నాయకుల సమావేశానికి హా జరైన ఆయన మాట్లాడుతూ చైతన్య కళాశాల వ్యాపార జ్వాలలో మరో విద్యార్థి సాత్విక్ మతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో ఈ విద్యా సంస్థలను తరమేస్తామని పలికిన కేసీఆర్ నేడు వాటికే కొమ్ముకాస్తున్నారని తెలి పారు. ప్రభుత్వ విధానాలను తక్షణమే పున్న సమీక్షించుకొని తగు చర్యలు ఇప్ప టికైనా తీసుకోకపో తేతగు మూల్యం అనివా ర్యమని తెలిపారు.గత రెండున్నర దశా బ్దాలుగా తెలంగాణలోని మధ్యతరగతి ప్రజలు పాలిట శాపమై వారి రక్త మాం సాలను పీల్చి పిప్పి చేస్తున్న విద్యాసంస్థలను కొనసాగించడంపై ప్రభుత్వం తక్షణమే కఠిన మార్గదర్శకాలు రూపొందించడమే కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో లాల్ కష్ణ, గొరిగే మల్లేశ్, జి. అంజి, లక్ష్మి నారాయణ, నందా గోపాల్, వెంకట కష్ణ, వద్దే బోయిన సైదులు, వంగూరు నారాయణ యాదవ్, మునస ప్రసన్న కుమార్, గుర్రం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల ఆశయ సాధనే మా లక్ష్యం



నవతెలంగాణ-ఓయూ

మాదిగ హక్కులు, ఆత్మగౌరవ కోసం దండోరా ఉద్యమంలో తమ నిండు ప్రాణాలను సైతం తణ ప్రాయం గా త్యాగం చేసిన ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు వెంకట్ అన్నారు. బుధవారం ఓయూ అధ్యక్షులు ఎల్.నాగ రాజు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోల్లూరు వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో అనేక సామాజిక కులవర్గ పోరాటాలకు దండోరా ఉద్యమమే స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మాదిగ జాతి హక్కు ల కోసం నిరంతరం పోరాటం చేసి తెల్ల బండ రవి మాదిగ, పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ,ప్రభాకర్ మాదిగ భారతి మాదిగ ఇంకా అనేకమంది తాము నమ్మిన సిద్ధాంతం కోసం అమరు లయ్యారన్నారు. వీరి పోరాటం వల్ల 2000 సంవత్స రంలో వర్గీకరణ సాధించి దాదాపు నాలుగు సంవత్స రాలు మాదిగ బిడ్డలు ఉన్నత ఉద్యోగాలు సాధించా రన్నారు. ఇది చూసి ఓర్వలేని కొందరు సుప్రీంకోర్టులో సవాల్ చేసి దాని ఆపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ గానీ బీజేపీ గానీ తమ స్వార్థ పూరిత రాజకీయాల వల్ల మాదిగలను ఓటు బ్యాంక్‌గా చుసినయి తప్ప తమ చిరకాల కోరికైన ఎస్సీ వర్గీకరణ కోసం ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధిస్తేనే అమరుల ఆశయం నెరవేరుతుందని, అప్పుడే వారికి నిజమైన నివాళులర్పించినట్టన్నారు. అధికా రంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామన్న బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్నా వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వానికి మాదిగల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ న్నా వచ్చేపార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమి డేల్లి తిరుమలేశ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,హైదరాబాద్ అధ్యక్షులు కానుగాంటి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంపటి శ్రీకాంత్, ఓయు వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలిపాక కిరణ్, అశ్వినీ, లలిత, అర్షిత, వైష్ణవి, జీవిత పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ



ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం మాదిగ స్టూడెంట్ యూనియన్ ఓయూ అధ్యక్షులు బొర్ర శాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి అమరులకు నివాళులు అర్పించారు.కొంగర శంకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తూ ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ సాధించి తీరుతామని, మాదిగల రాజకీయ అభివృద్ధికి, ఐక్యతకు తోడ్పడుతామన్నారు. రాష్ట్రంలో మాదిగ లకు ఎక్కడ అన్యాయం జరిగినా మాదిగ హక్కుల దండోరా ముందుం టుం దన్నారు. మాదిగలు ఈ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసించే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించడం లేదని చెప్పారు. ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకొని మాదిగల మీద కక్ష పూరిత చర్యను మానుకోవాలి తెలిపారు. మాదిగ అమరవీరులకు స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి సందీప్ ,వెంకట్, కొండల్, వీరేష్ బాలు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని న్యూ వైష్ణవి ఎనక్లేవ్ లో బిటి ప్యాచ్ వర్క్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ విచ్చేసి రోడ్డు నాణ్యత పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు తగు సూచనలు చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఈ పనులు సాంక్షన్ అయ్యాయి. ఇంతకుముందు గుంతల మయంగా ఉన్న రోడ్డు ఇప్పుడు రోడ్డు వేయడ ముతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నాగిళ్ళ బాల్ రెడ్డి, కనకరాజ్ గౌడ్, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు గంప కష్ణ, ఈశ్వరయ్య, సం తోష్, రామకృష్ణ, శేఖర్ నాయక్, విశ్వనాథ్, రవి,వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు సాయన్న

వి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ ముషీరాబాద్

దివంగత ఎమ్మెల్యే సాయన్న ప్రజానేత అని రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వి ఎస్‌టీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు వి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. బుధవారం సాయన్న దశ దిన కర్మ సందర్భంగా హెూమ్ మంత్రి మహమూద్ అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి ఆయన పాల్గొని సాయన్నకు నివాళులర్పించారు.

సదస్సు కు అపూర్వ స్పందన

నవతెలంగాణ-ఓయూ



ఇంజినీరింగ్‌లోని వివిధ విభాగాలకు కత్రిమ మేథ సాంకేతికతను అనుసంధానించటం ద్వారా నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు దృష్టి సారించాలని ఎంఫిజో ఐటీ సొల్యూషన్స్ కత్రిమ మేధ విభాగం వ్యవస్థాపకులు డాక్టర్ శిరీష కాశినాథుని అభిప్రా యపడ్డారు. కేవలం కంప్యూటర్ సైన్స్ కే పరిమితం కాకుండా ఇంజినీరింగ్‌లో అన్ని విభాగాల విద్యార్థులు అదనంగా ఏఐ సాంకేతికత నైపుణ్యం సాధించటం ద్వారా ఉద్యోగావకాశాలతో పాటు సాంకేతిక రంగంలో దేశానికి సేవ చేయెుచ్చన్నారు. జాతీయ మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ డే సందర్భంగా "కత్రిమ మేధ - మారనున్న సాంకేతిక రంగ ముఖచిత్రం" అనే అంశంపై ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సుకు ఆమె ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. దేశీయంగా అభివద్ధి చేసిన అప్లికేషన్స్ వాడటం ద్వారా మరిన్ని ఆవిష్కరణల దిశగా విద్యార్థులు, పరిశోధకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉస్మానియాలో కత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ విభాగాలు అందుబాటులోకి తీసుకొచ్చామని ఓయూలో ఉన్న మౌలిక వసతులను వినియోగించుకుని విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫె సర్. జి. మల్లేశం సూచించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ. పి. చంద్ర శేఖర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ప్రొ. జి. ఏసురత్నం, ప్రొ. మంగు, డాక్టర్ ఎన్.సుశీల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొన్నాల సురేందర్ మాదిగకు నివాళ్లు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



పొన్నాల సురేందర్ మాదిగ వర్థంతి సందర్భంగా అబిడ్స్ త బజార్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ వి మహేందర్ కుమార్, మీసాల క్రాంతి, తదితర నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఏసీపీకి బీఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు

నవతెలంగాణ -నేరేడ్ మెట్



నేరాల నియంత్రణ కు పోలీసులు తీసుకుంటున్న చర్యలలో భాగంగా ప్రజలు కూడా వారి కాలనీలో సీసీ కెమెరా లు ఏర్పాటు తో తమకు సహకరిం చాలని కుషాయిగూడ నూతన ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయనను బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ నూతన ఏసీపీగా బాధ్యత లు స్వీకరించిన వెంకట్ రెడ్డిని వారు పూలబొకే, శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలి

నవతెలంగాణ-మల్కాజిగిరి



కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కార్పొరేటర్ ప్రేమకుమార్ అన్నారు. బుధవారం 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండీసీ నాలా పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమం ఎఫ్‌సీలో ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్,నాయకులు బాబు,సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్,కాలని అధ్యక్షుడు మురళి,వీరబద్రం,నారాయణ్ రావు, తదితరులు పాల్గొన్నారు



100 మంది మహిళలకు పరీక్షలు..

నవతెలంగాణ-కాప్రా

కాప్రా, గాంధీనగర్‌లో 100 మంది మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, గైనిక్ ప్రాబ్లమ్స్, డెంటూ ఓరల్, డిజిటల్ మెమోగ్రఫీ, పాప్స్‌మిరి, నిర్ధారణ పరీక్షలు -అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఆధ్వర్యంలో, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ సహాయ సహకారాలతో నిర్వహించారు. ఇటు వంటి మంచి కార్యక్రమాలు సద్వినియోగంగా జరగడానికి కంకణం కట్టుకొని కృషి చేస్తున్న అభయ టీంను అభయ అసోసియేషన్ అధ్యక్షురాలు ధీరం ఉష అభినందించారు. టెస్ట్ రిపోర్ట్స్ అందరివి కూడా నార్మల్ గా వచ్చి అందరూ ఆరోగ్యంగా ఉండాలి అని అధ్య క్షురాలు ఉష తెలిపారు. అందరికీ అవసర మైన మందులు కూడా అభయ వారు అందిం చారు. అతిథిగా విచ్చేసిన బీఎల్ఆర్ ఫౌం డేషన్ నాయకుడు బండారు లక్ష్మారెడ్డి అభయ అసోసియేషన్ వారు చేపడుతున్న కార్యక్ర మాలు అద్భుతమని. ఇందుకు తమ సంస్థ నుండి ఎల్లప్పుడూ సహకారం అందుతుందని తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు అనుమూల నరసింహారెడ్డి, గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇందిరన్న సత్యనారాయణ, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ ఎన్. జయలత ఆధ్వర్యంలో టీం డాక్టర్ సౌజన్య, డాక్టర్ శివప్రసాద్, క్యాంప్ కోఆర్డినేటర్ ప్రసాద్, అభయ టీం ఫౌండర్ శేషు, హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఝాన్సీ లక్ష్మి,సెక్రెటరీ సుచిత్ర రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అలివేణి, అపర్ణ, ఇందిరా, గౌరీ, శేషు కుమారి భాను , హేమ ,కామేశ్వరి, గాంధీనగర్ అభయ వాలంటీర్స్ మాలతి ,నవనీత, రజిని, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.



వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినోభా నగర్‌లో ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమం జరిగింది. శక్తి కేంద్ర ఇంఛార్జి వి.సర్వేశ్ యాదవ్ అధ్యక్షతన బూత్ నెంబర్ లు 217,218,219 స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలలింగం, మాజీ కౌన్సిలర్లు నరసింహ గౌడ్, ఆనంద్ గౌలికర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవి యాదవ్ లు మాట్లాడారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు సోమ్నాథ్ చారి, ఐలేష్, అశోక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ ఉమా మహేశ్వరి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఆర్.టి.ఐ సెల్ కన్వీనర్ మణి రత్నం, భజరంగ్, రాములు యాదవ్, మల్లేష్ యాదవ్, అడ్వకేట్ రాము, భాస్కర్, లక్ష్మి నారాయణ, సృకేష్ గౌడ్, శివ గౌడ్, జయమ్మ, విజయ లక్ష్మి, వెంకటేష్, సుమలత, రమేష్, నరేందర్, సూర్యకాంత్, సాయి రామ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ -నేరేడ్‌మెట్

అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. శోభారాణి

నవ తెలంగాణ- నేరేడ్ మెట్



అంగన్ వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి. శోభారాణి అన్నారు. బుధవారం తెలంగాణ అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె సందర్భంగా అల్వాల్ సిడిపిఓ ఆఫీస్ యాప్రాల్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నానుద్దేశించి ఆమె మాట్లాడుతూ.. అంగన్ వాడి ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలనన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఇవ్వాలని, పెన్షన్ కల్పించాలని రిటైర్మెంట్, బెనిఫిట్ ఇవ్వాలని, బకాయి పడ్డ కూరగాయ డబ్బులు ,ట్రాన్స్‌ఫర్ డబ్బులు వెంటనే చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. యూనియన్ ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ శివరాణి మాట్లాడుతూ... అంగన్ వాడిలపై అధికారుల వేధింపులు అరికట్టాలని, పని భారాలని తగ్గించాలని డిమాండ్ చేశారు. యూనియన్ కోశాధికారి కామ్రేడ్ బాలమణి మాట్లాడుతూ.. అంగన్వాడీలు టీచరు, హెల్పర్ మరణిస్తే వారికి మట్టి ఖర్చు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఆన్లైన్ పేరు మీద అంగన్వాడి ఉద్యోగులకు నిద్ర లేకుండా చేస్తున్నారని దీంతో వారి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. వెంటనే వారిపై పని భారాన్ని తగ్గించాలని కోరారు. సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల్ని అంగన్వాడీ ఉద్యోగం కాకుండా ఇతర పనిలోకి పంపడం చేయించడంతో పేద ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. పేద ప్రజల కోసం పని చేయాల్సిన అంగన్వాడి టీచర్లు, స్కూల్ వదిలి ఎలక్షన్ పేరు మీద ఎమ్మెల్యే బర్త్ డే కార్యక్రమంలో పాల్గొనేలా చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల అంగన్వాడీ స్కూల్స్ నాణ్యత తగ్గిపోయిందని, టీచర్లని అంగన్వాడి పనికి మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ... మహిళలకు న్యాయం చేయాలన్నారు. ఐసిడిఎస్ గ్రూపు మహిళలకు అన్యాయం చేయడం,వారిని వేధించడం దుర్మార్గమన్నారు. వెంటనే ఉమెన్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు చర్య తీసుకొని అంగన్వాడీ టీచర్లపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని కోరారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కామ్రేడ్ ఉన్ని కృష్ణ మాట్లాడుతూ..ఈ నెల 2,3 తేదీలలో కలెక్టర్ ఆఫీస్ వద్ద చేపట్టనున్న ధర్నాలో టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

నిమ్స్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించండి : జూనియర్ డాక్టర్ల అసోసియేషన్



నవతెలంగాణ-అంబర్‌పేట

అనునిత్యం పని ఒత్తిడిలో ఉండే డాక్టర్లు ఉల్లాసంగా క్రీడల్లో పాల్గొనడానికి నిమ్స్ ఆస్పత్రిలో ఒక మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను నిర్మించాలని ని మ్స్ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ సాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం చైర్మన్ ఛాంబర్‌లో జూనియర్ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జిషాన్, కార్యదర్శులు డాక్టర్ శరత్ డాక్టర్ శ్రీనివాస్‌లు వారిని కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. జూనియర్ డాక్టర్లు ఎంతో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని . వారు ప్రతినిత్యం క్రీడల్లో పాల్గొని కొంత మానసిక విశ్రాంతిని పొందడానికి నిమ్స్ ఆస్పత్రిలో ఒక మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అవసరం ఉందని, అందుకు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తరపున మంజూరు చేయాలని వారు చైర్మన్ కు విన్నపం చేశారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన సాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ నిమ్స్ లో మినీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించి త్వరలోనివేదికను సిద్ధం చేయాలని సాట్స్ ఇంజనీరింగ్ అధికారి దీపక్ కు ఆదేశాలు జారీ చేశారు.

'యువతలో పెరుగుతున్న నేర చరిత్ర'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సినిమాలు, సీరియల్స్, సెల్ ఫోన్, సోషల్ మీడియా ప్రభావంతో నేడు యువతలో రోజు రోజుకు నేర చరిత్ర పెరిగిపోతుందని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.ర్యాగింగ్ విష సంస్కృతికి ప్రీతి లాంటి యువత బలవుతున్నారని, కార్పోరేట్ కాలేజీలలో సైకోలు చేస్తున్న అఘాయిత్యాల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు కడుపు కోత మిగిలి దుఃఖ సాగరంలో మునుగుతున్నారన్నారు. సోషల్ మీడియా ప్రభావం యువతపై తీవ్ర ప్రభావం చూపుతుందని, సినిమాలు, సీరియల్స్ యువతకు మంచి సందేశాలు ఇవ్వాలని, హింసను ప్రేరేపించరాదని సూచించారు. రాజకీయ నేతలు యువతను రెచ్చగొట్టే ప్రసంగాలు, చర్యలు మానుకోవాలని కోరారు.నేరాలకు పాల్పడుతున్న ఎంతటి వారికైనా కఠిన శిక్షలు విధించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

జాతీయస్థాయి ఉగాది ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం

నవతెలంగాణ-కల్చరల్

తెలుగు సంస్కృతి ప్రతిబింబించే రీతిలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వ్యక్తులకు, సంస్థలకు జాతీయస్థాయి ఉగాది ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చని సోషల్ మీడియా క్లబ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి శ్యాంసుందర్ ప్రకటించారు. ఆయా రంగాలలో ప్రతిభ చూపడంతో పాటు పలువురికి ఆదర్శప్రాయమైన వారికి సంస్థ చైర్మన్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. సమాజ సేవ, రచయితలు, కళాకారులు, క్రీడా కారులు, వివిధ సంస్థల అధినేతలు, విద్యాసంస్థల నిర్వాహకులు, సాఫ్ట్వేర్ రంగ ప్రముఖులు, లలిత కళల పట్ల ఆసక్తి కలిగిన వారు ఈ అవార్డునకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి తేదీ మార్చి 15, 2023 మరిన్ని వివరాలకు దరఖాస్తులు ఆన్లైన్ లో పొందేందుకు ఫోన్ 9247458364 నకు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు .



సాహిత్య సంగీతాలు మానసిక ఉల్లాసాలు

నవతెలంగాణ-కల్చరల్

సాహిత్య సంగీతాలు మానసిక ఉల్లాసాలని బి.సి.కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకులాభారణం కృష్ణమోహన రావు అన్నారు సూర్యోదయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్యహణ లో ఘంటసాల గాన గౌతమి చిప్పాడ నాగేశ్వర రావు గీతాంజలి ల గాన విభావరి రసరమ్యం గా జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణ మోహన రావు పాల్గొని నాగేశ్వరరావు గొంతులో ఘంటసాల పరకాయ ప్రవేశం చేశారని కొనియాడారు. కళాకారులను ప్రోత్సహించటం, అదుకొవటం ప్రతి ఒక్కరు బాధ్యతగా అనుకోవాలన్నారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సురేఖ రెడ్డి స్వార్థం లేని సహాయం బి.పీ,షుగర్ వ్యాధులు లేకుండా చేస్తుందని అన్నారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామ రాజు అధ్యక్షత వహించిన సభలో నాగేశ్వరరావుకు గాన కళా తపస్వి బిరుదు ను బహుకరించారు.



ఓల్డ్ బోయినపల్లిలో 8వ రోజు జోడో అభియాన్ యాత్ర

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ పీసీసీ సభ్యుడు డాక్టర్ సత్యం శ్రీరంగం అధ్యక్షతన ఎనిమిదో రోజు జోడో యాత్ర జరిగింది. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి దండుగల యాదగిరితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కర పత్రాల ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. రైతులకు రెండులక్షల వరకు రుణాలమాఫీ, అలాగే సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి రూ. ఐదు లక్షల వరకు ఆర్థిక సాయం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, అసైన్డ్ భూములపై రైతులకు పూర్తి అధికారం, పట్టాల భూములుగా మార్పు, ఇందిరమ్మ రైతు భరోసా పథకం కింద రైతులందరికీ, కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు పెట్టుబడి సాయం, రైతు కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మోసపూరిత హామీలతో ప్రజలను, నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి,నల్లోల రాజేందర్, అరవింద్ నాయుడు, కిరణ్ గౌడ్, అశోక్, ఉదయ్, అస్లాం మహేందర్, ముఖేందర్, హేమంత్,శేఖర్ గజానంద్, జల్లా శివ,భరత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పూజా కార్యక్రమం

నవతెలంగాణ-కాప్రా



టీఎస్ఐఐసీ కాలనీలో తల్లూరి నాగేశ్వరరావు ఝాన్సీ లక్ష్మి దంపతుల కూతురు డాక్టర్ వేములపల్లి శ్వేత జాహ్నవి, అల్లుడు డాక్టర్ వేములపల్లి వరుణ్ నూతన యూనివర్సల్ హాస్పటల్ లో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుషాయిగూడ లైన్స్ హాస్పిటల్ చైర్మెన్ , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , వెట్ ఇండియా సాంబశివరావు, వీఎంఎల్ ప్రసాద్ ,టీజీకే మూర్తి , రామకృష్ణారావు రామచంద్రారావు, కిషోర్ కుమార్, సుబ్బారావు, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొత్త రామారావు, టీటీడీ దేవస్థానం శ్రీ శ్రీనివాస కళ్యాణం ప్రతిమను బహుకరించారు. రామారావు మాట్లాడుతూ ఈ హాస్పిటల్ పేద ప్రజలకు సేవ చేయాలని, అందుబాటు ధరలో వైద్యం అందించాలని, ఈ డాక్టర్ దంపతులు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు.

ఫ్లై ఓవర్ రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన మేయర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి 17వ డివిజన్ కౌసల్య కాలనీ వద్ద ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణ పనులను 19వ డివిజన్ బాచుపల్లి చౌరస్తా వద్ద హెచ్ఎండిఏ ఫ్లై ఓవర్, రోడ్ వెడల్పు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, కాసాని సుధాకర్ ముదిరాజ్, ఎన్ఎంసి ఇంజినీరింగ్ అధికారులు, హెచ్ఎండిఏ హెచ్ఎండిఏ అధికారులు, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు మూర్తి, కృష్ణంరాజు, రమణ, నాయుడు ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చర్యలు

కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

మంత్రి కేటీఆర్ ఆలోచనకు అనుగుణంగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభ్యర్ధన మేరకు మోడల్ నియోజివర్గంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో బాలానగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న గత 20 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్తు ఇనుప స్తంభాలు శిథిలావస్థకు చేరడంతో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఎలక్ట్రికల్ ఏఈ అక్బర్‌తో కలిసి దాదాపు 60 విద్యుత్తు స్తంభాలను మార్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పనులలో పురోగతికి ఎలక్ట్రికల్ డీఈకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్ గౌడ్, రామ చంద్ర చారి, యం.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం క్యాన్సర్ హాస్పిటల్, లయన్స్ క్లబ్ జూబ్లీ హిల్స్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఒకరి రక్తదానం మరొకరి ప్రాణదానం అవుతుందని, రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న హృదయ సంబంధిత, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేయడం వల్ల హృదయ సంబంధిత వ్యాధులు దరిచేరకుండా ఉంటాయన్నారు. ఆరోగ్యంగా ఉన్న ఒక వ్యక్తి ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చున్నారు. ఈ రక్తదాన శిబిరంలో కళాశాలకు చెందిన వంద మందికి పైగావిద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి ,కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె.త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఎ.మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్. లోకనాథం, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు.

మెడికల్ షాప్‌ను ప్రారంభించిన శంభీపుర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ గండి మైసమ్మలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య మెడికల్ షాప్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపుర్ క్రిష్ణ ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, ఆనంద్ కుమార్, గోపాల్ రెడ్డి, శంకర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రెటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నిజాంపేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, 7వ వార్డు ప్రెసిడెంట్ సుదర్శన్, మునిసిపల్ యూత్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాయకులు ప్రేమ కుమార్, ప్రభాకర్ గుప్త, కొసరు రవి, రంజిత్ రెడ్డి, దారా మహేష్, లోకేష్, యాదగిరి, షాప్ నిర్వాహకులు, స్థానికులు, తదితరులు.

కామ్రేడ్ బొట్టు భిక్షపతి అకాల మరణం పార్టీకి తీరని లోటు

సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు, జగద్గిరిగుట్ట అభివృద్ధి కోసం, పార్టీ అభ్యున్నతి కోసం తనవంతు సేవలందించిన గొప్ప ఉద్యమకారుడు కామ్రేడ్ తుమ్మల (బొట్టు) భిక్షపతి అని సీపీఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం కొనియాడారు. మంగళ వారం అనారోగ్యం కారణంగా ఆయన నివాసం వద్ద మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్ , సీపీఐ నాయకులతో కలిసి బిక్షపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ బొట్టు బిక్షపతి సేవలు మరువలేనివని, ఒచేత్తో ఉద్యోగం, మరోచేత్తో ఉద్యమం సమానంగా తన కర్తవ్యాన్ని నిర్వహించిన గొప్ప వ్యక్తి అకాలంగ మృతిచెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యకమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉజ్జిని హరనాథ్ రావు, మున్సిపల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు చర్లపల్లి రాములు, బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందల శ్రీనివాస్ ,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఆకు బత్తిని ప్రవీన్, దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్ష కార్యదర్శులు కత్తుల దుర్గయ్య, కొమ్ము వెంకటేష్ సీపీఐ సీనియర్ నాయకులు పున్నం యాకయ్య, చిగురు వెంకటేష్, ఆవుల కృష్ణ, డప్పు రామస్వామి, సాయిలు, బాబు, ఇమామ్, సోమయ్య, నర్సయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.



పిల్లలు వీధి కుక్కల పట్ల అనుసరించే తీరుపై అవగాహన



నవతెలంగాణ-దుండిగల్

వీధి కుక్కల నుండి చిన్న పిల్లలు ఎలా నడుచుకోవాలో అవగాహన కార్యక్రమంను మున్సిపల్ కమిషనర్ కే.సత్య నారాయణ రావు అధ్యక్షతన బుధవారం బహదూర్‌పల్లి వార్డ్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎస్‌పీసీఏ సభ్యులు సాయిశ్రీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఏవిధంగా వీధి కుక్కల వద్ద నడుచుకోవాలో, ఏవి చేయకూడదో వివరించారు. అదేవిధంగా పొరపాటున కుక్కలు కరిచినప్పుడు తీసుకోవలసిన జగత్తలు వివరించారు. కమిషనర్ మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల నివారణ చర్యలలో భాగంగా బ్లూ క్రాస్ సొసైటీ వారితో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, వారు వీధి కుక్కలను తీసుకొని వెళ్లి పిల్లలు పుట్టకుండా నియంత్రణ ఆపరేషన్, యాంటి రేబీస్ టీకా వేసి వదిలిపెట్టడం జరుగుతంది అని వివరించారు. ఎండాకాలంలో డీ హైడ్రైషన్ వలన కుక్కలు వింతగా ప్రవతిస్తాయి, కావున వాటికి కావలసిన తాగు నీటిని, ఆహరంను పిల్లలు తిరగని ప్రదేశాలలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ తుడుము పద్మారావు, కౌన్సిలర్స్ మైసగారి సుజాత వెంకటేష్, శివనూరి నవనీత మల్లేష్, జిల్లాపరిషత్ ఉన్నత హెడ్ మాస్టర్ రవీంద్రనాథ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ కే.అంజయ్య, కరుణాకర్ రెడ్డి, విజయ భాస్కర్, జవాన్ సురేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



నవతెలంగాణ - బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ రోడ్ నెం.4లో మల్లా రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలందరు ఉచిత వైద్య శిబిరంలో డయాబెటిక్, బీపీ, షుగర్, జనరల్ ఫిజీషియన్ లాంటి సమస్యలతో బాధలు పడుతున్న వారందరూ ఉచితంగా పరీక్షించుకోవాలని కోరారు. అదేవిదంగా డెంటల్ కోసం మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులను సమయం ఉ: 10 నుండి మ:1 వరకు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారికి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఖాజా, చాంద్ పాషా, తయ్యబ్, ముక్తార్, అఫ్జల్, ఫహీమ్, కోఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరణ

కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణా ఓపెన్ స్టేట్ లెవల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ (ఖేలో భారత్) కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్స్ పోస్టర్ను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె. అరుణ సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్, ఛాంపియన్‌షిప్ నిర్వాహకురాలు కొత్తకాపు అరుణ రవీందర్రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. క్రీడాకారుల్లోని నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేలా కేంద్రం ప్రోత్సాహమందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వం ప్రజల అభివృద్ధితోపాటు ఆరోగ్యం లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ తుడుము పద్మారావు తెలిపారు. బుధవారం దుండిగల్ మునిసిపల్ పరిధిలోని బహదూర్‌పల్లిలోని 11వ వార్డ్ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని దుండిగల్ వైస్ చైర్మెన్ శ్రీ తుడుము పద్మారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులని, కంటి పరీక్షలకు వెళ్ళేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ తీసుకువెళ్లాలని కోరారు. కంటి వెలుగు కేంద్రాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు సంబంధిత వైద్య సిబ్బంది పరీక్షలు చేస్తారని, అనంతరం పూర్తి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణరావు, కౌన్సిలర్స్ మైసగారి సుజాత వెంకటేష్, శివనూరి నవనీత మల్లేష్, ఆరోగ్య వైద్య సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ - మీర్‌పేట్

వైద్య విద్యార్థి డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దాసరి అరవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లెలగూడ చల్లా లింగా రెడ్డి ప్రభుత్వ హై స్కూల్‌లో చనిపోయిన డాక్టర్ ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితులు, బలహీనవర్గాల విద్యార్థులపై దాడులు పెరిగాయని అన్నారు. రోజురోజుకు యూనివర్సిటీలలో ర్యాగింగ్ భూతం పెరిగిందని దాన్ని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల స్నేహాభావంతో మెలగాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న విషయాలను దృష్టిలో పెట్టుకొని సమాజ మార్పు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు దాసరి భాస్కర్, వేణు, జనవిజ్ఞాన వేదిక నాయకులు కిషోర్, బాబు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రీతీ భాయ్ నిందితులను శిక్షించాలని కోవొత్తుల ర్యాలీ



నవతెలంగాణ-హయత్‌నగర్

కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ విధులు నిర్వహిస్తున్న ప్రీతి బాయ్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ ధనావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో డా.దారావత్ ప్రీతిబాయికు జరిగిన అన్యాయానికి న్యాయం జరిగి ఆమే ఆత్మ శాంతించాలని హయత్ నగర్‌లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి ,గజ్జి శ్రీనివాస్,నర్సింహ,గోపి నాయక్,నందు నాయక్ , హన్మంతు నాయక్, వెంకటేష్,జగన్, కిట్టు, స్వామి, గుణ గిరిజన నాయకులు శ్యామ్ నాయక్ కైలాష్ నాయక్, శ్రీను, నిఖిల్, సాయి తడితురులు పాల్గొన్నారు.

12 శాతం పెరిగిన జీఎస్టీ వసూళ్లు

- ఫిబ్రవరిలో రూ.1,49,577 కోట్లు వసూళు
- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ : జీఎస్టీ వసూళ్లు 12 శాతం పెరిగాయని, ఫిబ్రవరిలో రూ.1,49,577 కోట్లు వసూళు అయిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేసింది. సీ జీఎస్టీ రూ.27,662 కోట్లు, ఎస్‌జీఎస్‌టి రూ.34,915 కోట్లు, ఐజీఎస్టీ రూ.75,069 కోట్లు, సెస్ రూ.11,931 కోట్లు వసూళు అయినట్టు తెలిపిం ది. గతేడాది ఫిబ్రవరిలో వచ్చిన జీఎస్టీ ఆదాయం (రూ.1,33,026 కోట్లు) కంటే, ఈ ఏడాది ఫిబ్రవరిలో 12 శాతం జీఎస్టీ ఆదాయం పెరిగిందని పే ర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,557 కోట్లు వసూలు కాగా, అది గతేడాది (రూ.3,157 కోట్లు)తో పోల్చితే 13 శాతం పెరిగింది. తెలంగాణలో 4,424 కోట్లు వసూలు కాగా, అది గతేడాది (రూ.4,113 కోట్లు)తో పోల్చితే 8 శాతం పెరిగింది.

పెరిగిన నిరుద్యోగ రేటు

- ఫిబ్రవరిలో 7.45 శాతం నమోదు
- హర్యానాలో అత్యధికం...ఛత్తీస్‌గఢ్ అత్యల్పం

న్యూఢిల్లీ : దేశంలోని నిరుద్యోగ రేటు మళ్లీ పెరిగింది. ఫిబ్రవరిలో 7.45 శాతం నమోదు అయింది. ఈమేరకు బుధవారం సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 7.45 శాతం నిరుద్యోగ రేటు నమోదు అయింది. పట్టణ నిరుద్యోగ రేటు 7.93 శాతం కాగా, గ్రామీణ నిరుద్యోగం 7.23 శాతం నమోదు అయింది. జనవరిలో 7.14 శాతం నిరుద్యోగ రేటు ఉండగా, అది ఫిబ్రవరి నాటికి 7.45 శాతానికి పెరిగింది. దేశంలో అత్యధికంగా నిరుద్యోగ రేటు నమోదు అయిన రాష్ట్రాల్లో 29.4 శాతంతో హర్యానా మొదటి స్థానంలో నిలిచింది. 28.3. శాతంతో రాజస్థాన్ రెండో స్థానంలో నిలిచింది. 21 శాతంతో సిక్కిం, 17.1 శాతంతో జమ్మూ కాశ్మీర్, 16.8 శాతంతో జార్ఖండ్, 13.9 శాతంతో హిమాచల్ ప్రదేశ్, 12.3 శాతంతో బీహార్, 11.7 శాతంతో త్రిపుర, 11.1 శాతంతో గోవా, 8.6 శాతం ఢిల్లీ, అసోం, 8.2 శాతంతో పంజాబ్ తరువాత స్థానాల్లో నిలిచాయి. మిగిలిన రాష్ట్రాలన్నీ జాతీయ సగటు కంటే తక్కువ నిరుద్యోగ రేటును నమోదు చేసుకున్నాయి. 0.8 శాతంతో ఛత్తీస్‌గఢ్ అత్యల్ప నిరుద్యోగ రేటు నమోదు చేసుకుంది.

తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగం స్వల్పంగా..

తెలుగు రాష్ట్రాలల్లో ఆంధ్రప్రదేశ్‌లో 6.6 శాతంతో జాతీయ సగటు కంటే తక్కువ నిరుద్యోగ రేటు నమోదు అయింది. అయితే ఏపీలో జనవరి నెలలో 5.5 శాతం నిరుద్యోగ రేటు నమోదు కాగా, ఫిబ్రవరి నాటికి 6.6 శాతానికి పెరిగింది. తెలంగాణలో 5.8 శాతంతో జాతీయ సగటు కంటే తక్కువ నిరుద్యోగ రేటు నమోదు అయింది. అయితే గత నెల (జనవరి) కంటే ఇప్పుడు కాస్తా పెరిగింది. జనవరిలో 5.3 శాతం నిరుద్యోగ రేటు నమోదు కాగా, ఫిబ్రవరిలో 5.8 శాతానికి పెరిగింది.

రైతు ఆత్మహత్యలు వద్దు...మా దగ్గరికి రండి

- రాష్ట్ర రుణ ఉపశమన కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వ్యవసాయంలో వచ్చిన నష్టాలతో అప్పులు తీర్చలేక క్షణికావేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దనీ, తమను సంప్రదిస్తే, పరిష్కారమార్గాలు చూపుతామని తెలంగాణ రాష్ట్ర రుణ ఉపశమన కమీషన్ చైర్మెన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయం వృద్ధి చెందిదనీ, రైతుల కోసం అనేక పథకాలు ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ అవసరాల కోసం ప్రయివేటు, బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని, నష్టాలపాలై, అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్న ఐదు ఎకరాల లోపు రైతులు, గ్రామీణ చేతివృత్తిదారులు హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. బుధవారం తమ కార్యాలయంలో రుణ బాధిత రైతుల దరఖాస్తుల్ని పరిశీలించి, కోర్టు హాలులో పరిష్కరించినట్టు చెప్పారు. ఇతర వివరాలకు తమ కార్యాలయం నెంబర్ 040-2339 3532 ఫోన్ చేయాలని కోరారు.

వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ : బండి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందనీ, కేసీఆర్ సీఎం అయ్యారని తెలిపారు.

బీఆర్ఎస్‌పై సీఎం కేసీఆర్ ఫోకస్

- నేషనల్ జనరల్ సెక్రెటరీగా హిమాన్షు తివారీ
- మహారాష్ట్ర డివిజన్ కో ఆర్డినేటర్ల నియామకం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ విస్తరణపై సీఎం కేసీఆర్ ఫోకస్ చేశారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో భారీ సభ బహిరంగ నిర్వహించిన ఆయన...ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర అధ్యక్షుడిని నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా నేషనల్ జనరల్ సెక్రటరీగా హిమాన్షు తివారీని నియమించారు. బుధవారం ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ మహారాష్ట్ర డివిజన్ కోఆర్డినేటర్లను ప్రకటించారు. ఇతర రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పలు రాష్ట్రాల్లో పార్టీ నేతలను నియమిస్తున్నారు. ఇటీవలే మహారాష్ట్ర బీఆర్ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా మాణిక్ కదమ్‌ను నియమించిన పార్టీ అధినేత...తాజాగా ఆ రాష్ట్ర డివిజన్ కోఆర్డినేటర్లను నియమించారు. నాసిక్ డివిజన్‌కు దశరథ సావంత్, పుణె డివిజన్‌కు బాలసాహెబ్ జైరాం దేశ్‌ముఖ్, ముంబై డివిజన్‌కు విజయ్‌తనాజీ మోహితే, ఔరంగాబాద్ డివిజన్‌కు సోమ్‌నాథ్ థోరట్, నాగ్‌పూర్ డివిజన్‌కు ద్యానేష్ వాకుడ్‌కర్, అమరావతి డివిజన్‌కు నిఖిల్ దేశ్‌ముఖ్‌ను కోఆర్డినేటర్లుగా నియమించారు.

నేటి నుంచి ప్రజా రవాణా సంస్థల కబడ్డీ టోర్నమెంట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అఖిల భారత ప్రజా రవాణా సంస్థల కబడ్డీ టోర్నమెంట్-2023 హకీంపేటలోని టీఎస్‌ఆర్టీసీ ట్రాన్స్‌పోర్ట్ అకాడమీలో గురువారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్(ఏఎస్‌ఆర్టీయూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఈ టోర్నమెంట్‌కు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) ఆతిథ్యం ఇస్తోంది. ఆర్టీసీ ఉద్యోగులకు మానసిక ఉల్లాసంతో పాటు చక్కటి ఆరోగ్యం లభించేందుకు ఏఎస్‌ఆర్టీయూ ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నదని టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్దన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ కబడ్డీ టోర్నమెంట్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ మహారాష్ట్ర, హర్యానా ఆర్టీసీలతో పాటు నవీ ముంబై, బహన్ ముంబై, పుణే మహానగర్ పరివాహన్, బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లు పాల్గొంటున్నాయని వివరించారు. కబడ్డీ ట్రోఫీ కోసం మొత్తంగా 9 జట్లు తలపడనున్నాయని పేర్కొన్నారు. ఈ పోటీలను గురువారం ఉదయం 9.30 గంటలకు ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారక తిరుమలరావు ప్రారంభిస్తారు.

సారా అలీఖాన్‌తో షాప్సీ యొక్క తాజా ప్రచారం

నవతెలంగాణ : భారత్ యొక్క అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్‌వాల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ షాప్సీ బై ఫ్లిప్‌కార్ట్ నేడు తమ నూతన ప్రచారంను తమ బ్రాండ్ ప్రచారకర్త సారా అలీఖాన్‌తో కలిసి విడదల చేసింది. ఈ ప్రచారానిన ప్రధానంగా, ఈ ప్లాట్‌ఫామ్ యొక్క సరసమైన ధరలు మరియు విస్తృత శ్రేణి ఉత్పత్తులు మరీ ముఖ్యంగా విలువను కోరుకునే వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని తీర్చిదిద్దారు. ఈ టీవీసీని భారతీయ కుటుంబాలు, తల్లిదండ్రులు తమ పిల్లలు షాపింగ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టడాన్ని సహించరు అనే నేపథ్యంతో తీర్చిదిద్దారు.ఈ ప్రచారంలో ఏ విధంగా ఆన్‌లైన్‌లో షాప్సీపై షాపింగ్ చేయడం అనేది అత్యంత అందుబాటు ధరలో ఉంటుందనేది తెలపడంతో పాటుగా కుర్తీలు, చీరలు, వాచీలు, గృహ ఉత్పత్తుల విభాగాలలో అత్యుత్తమ విలువను పొందవచ్చనేది తెలుపుతుంది. సారా అలీఖాన్ కథానాయికగా కనిపించే ఈ ప్రచార చిత్రం ద్వారా భారత్ వినియోగదారుల కోసం అత్యంత అందుబాటుధరలలోని షాపింగ్ గమ్యస్థానంగా షాప్సీ నిలుస్తుందనేది వెల్లడిస్తారు.

సిలిండర్‌కు మోడీ బొమ్మ వేయండి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు సబితా విజ్ఞప్తి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రేషన్‌షాపుల్లో మోడీ బొమ్మ వేయనందుకు బాధపడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్...సిలిండర్ ధర పెంచడంతో ప్రజలు బాధపడుతున్నారనీ, ఆ ధరలు పెంచిందోవరో తెలియాలంటే వాటిపై మోడీ బొమ్మ వేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. బుధవారం అసెంబ్లీలో బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ సురభి వాణిదేవిలతో కలిసి సబితా విలేకర్లతో మాట్లాడారు. ఎనిమిదేండ్లుగా మోడీ ప్రభుత్వం ఏదైనా మంచి చేస్తుందేమో అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. మంచి చేయకపోగా ధరలు విపరీతంగా పెంచేస్తున్నారని విమర్శించారు. తాజాగా సిలిండర్ ధర రూ. 50 రూపాయలు పెంచారని గుర్తు చేశారు. త్వరలోనే మహిళా దినోత్సవం రానున్న నేపథ్యంలో మోడీ సిలిండర్ ధర పెంచి మహిళలకు కానుక ఇచ్చారని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే ప్రజల జేబులు ఖాళీ చేసే పార్టీగా మారిందన్నారు. ధరలు పెంచడం... ప్రజలను ముంచడం బీజేపీ విధానంగా మారిందని విమర్శించారు. ఆదానీ ఆస్తులు కరిగిపోతున్నాయనీ, ఇప్పుడు ధరలు పెంచి ప్రజల ఆస్తులు కూడా కరిగిపోయేలా చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. మహిళలపై మోడీ వివక్షకు సిలిండర్ ధరల పెంపు ఓ ఉదాహరణ అని తెలిపారు. ప్రజలు గ్యాస్ పొయ్యి నుంచి మళ్లీ కట్టెల పొయ్యికి మళ్లేలా ధరలు పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు మోడీని దేవుడు అంటున్నారనీ, ధరలు పెంచుతున్నందుకు మోడీ దేవుడిలా కనపడుతున్నారా? అని ప్రశ్నించారు. మహిళలు వంటింటికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వానికి మహిళలే చరమ గీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. మహిళలు బీజేపీకి వ్యతిరేకంగా సంఘటితం కావాలనీ, గురు, శుక్రవారాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

సాత్విక్ ఆత్మహత్య...ఆ ఆరోపణలన్నింటిపై విచారణ జరిపిస్తాం

విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య బాధాకరమని.. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురి చేయవద్దని స్పష్టం చేశారు. ఒత్తిడి ఉండకూడదనే ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజీ తీసేయాలని ముఖ్యమంత్రి చెబుతున్నారని తెలిపారు. సాత్విక్ ఆత్మహత్య విషయంలో వస్తున్న ఆరోపణలన్నింటిపై విచారణ జరిపిస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఒకేసారి 'ఇంటింటికీ టీడీపీ' ప్రారంభించాలి

- టెలికాన్ఫరెన్స్‌లో కాసాని దిశానిర్ధేశం



నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ అంతటా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని వచ్చే పది రోజుల పాటు ఉద్యమస్థాయిలో విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నేతలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలుచేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలనీ, తద్వారా తిరిగి వారి ఆశీర్వాదం పొందాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం కార్యకమం కొనసాగింపుపై కాసాని పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల నేతలతో మాట్లాడుతూ ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సక్సెస్ చేయాలని చెప్పారు. అన్ని పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమాన్ని ప్రారంభించారా ? లేదా అని నాయకులను ఆరా తీశారు. మంగళవారం ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. బుధవారం మహబూబ్‌నగర్ , మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, చేవెళ్ల, కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. కుత్బుల్లాపూర్, ఖమ్మం, సత్తుపల్లి, మధిర, వైరా, పినపాక, వికారాబాద్, షాద్‌నగర్, కరీంనగర్ కార్పోరేషన్, ఆర్మూర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాలో పార్టీ నాయకులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఇదే క్రమంలో అన్నివర్గాల ప్రజలను పార్టీలోకి అహ్వానించి చేర్చుకోవాలనీ, భారీగా పార్టీ సభ్యత్వాలను నమోదు చేయాలని సూచించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన లక్ష్యమైన పార్టీ పునర్ నిర్మాణం దిశగా గ్రామ వార్డు స్థాయి నుంచి మండల పార్టీ కమిటీలను తప్పనిసరిగా నియామకం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా పార్లమెంటు పరిశీలకులు, అసెంబ్లీ కో-ఆర్డినేటర్లు మండల స్థాయి నాయకులతో సమన్వయం చేసుకోవాలని కోరారు.

కల్తీపై కొరడా

- విత్తనాలు, నూనెలు కల్తీ చేస్తే పీడీ యాక్ట్
- 'విజయ' ఉత్పత్తుల మార్కెటింగ్ పెంచండి
- వ్యవసాయశాఖపై సీఎస్ సమీక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో నకిలీ విత్తనాల మార్కెటింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. అలాగే నకిలీ వంటనూనెల తయారీ, విక్రయాలపై దృష్టి సారించాలనీ, అక్రమాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్‌తో పాటు చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేయాలని చెప్పారు. నకిలీ విత్తనాలు మార్కెట్ చేస్తున్న 551 మందిని అరెస్ట్ చేసి 347 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వీరిలో 16 మందిపై పీడీ చట్టం కేసులు పెట్టి, 11,872 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. బుధవారంనాడిక్కడి బీఆర్కే భవన్‌లో వ్యవసాయ శాఖపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఉద్యానవన శాఖ కమీషనర్ హనుమంతరావు, మార్కెటింగ్, సహకారశాఖ, ఆయిల్ ఫెడ్ , హాకా, గిడ్డంగులు, ఆగ్రోస్ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రంలో వివిధ నూనె ఉత్పత్తుల కంపెనీలతో పాటు కల్తీ నూనెలు చెలామణిలో ఉన్నాయనీ, వీటిని నిరోధించాలని ఆదేశించారు. ప్రజారోగ్యం దృష్ట్యా కల్తీ రహిత విజయ నూనె ఉత్పత్తుల మార్కెటింగ్‌ను విస్తృతం చేయాలని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగంతో అనుసంధానం చేయాలనీ, పండ్లను సేంద్రియ పద్దతిలో మాగపెట్టడం, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు క్యాంపస్ నియామకాలను కల్పించడం లాంటి వినూత్న విధానాలు అమలు చేయాలని అన్నారు. రైతులకు సాగునీటి సౌకర్యం, రైతు బంధు, యాంత్రీకరణ, రైతుబీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, వ్యవసాయోత్పత్తుల కొనుగోళ్లు తదితర అంశాల అమల్లో ఎక్కడా లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో కోటి ఇరవై లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందనీ, 56.37 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని వివరించారు. అగ్రి స్టార్టప్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, డిజిటల్ సర్వీసుల అందుబాటు కోసం చీఫ్ సెక్రటరీ చైర్ పర్సన్‌గా స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశామనీ, దీనిలో వ్యవసాయ శాఖ కార్యదర్శి, రెవిన్యూ శాఖ కార్యదర్శి, ఐటి శాఖ కార్యదర్శి ఉంటారని తెలిపారు. కూరగాయల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

భైరి నరేష్‌పై దాడికి పాల్పడ్డ దుండగులను

కఠినంగా శిక్షించాలి : తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు భైరి నరేష్‌పై బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, హిందూవాహిని కార్యకర్తలు మూకుమ్మడిగా పోలీస్ వాహనంలోకి చొరబడి విచక్షణారహితంగా దాడిచేయడాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడ్డ ఆ దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరింది. నరేష్‌కు రక్షణ కల్పించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధాంతాలు, నమ్మకాలను చట్టానికి లోబడి ప్రచారం చేసుకునే హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. హన్మకొండ ఆదర్శ లా కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న నరేష్ అంబేద్కర్ భవన్‌లో విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీలో పాల్గొనేందుకు వెళ్లారని తెలిపారు. బీజేపీ, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడ గుమికూడిన విషయాన్ని నరేష్ గమనించి పోలీసుల రక్షణ కోరాడని వివరించారు. వారి రక్షణతో పోలీస్ వాహనంలో ఉండగానే, దాన్ని అడ్డగించి విచక్షణారహితంగా దాడి చేయడంతో నరేష్ గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. పోలీసులు అడ్డుకోకపోతే నరేష్ ప్రాణాలకే ముప్పు కలిగేదని తెలిపారు. ఈ కాలంలో మతోన్మాదుల దాడులు, అరాచకాలు పేట్రేగుతున్నాయని విమర్శించారు. భౌతికంగా దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ప్రతిఘటించాలని కోరారు. గతంలో ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతింటే దానికి క్షమాపణ కూడా కోరిన నరేష్‌పై ఈ రకంగా వెంటాడి, వేటాడి దాడికి పూనుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

భైరి నరేష్‌కు తగిన రక్షణ కల్పించాలి : స్వేచ్ఛ జేఏసీ

భైరి నరేష్‌కు తగిన రక్షణ కల్పించాలని స్వేచ్ఛ జేఏసీ డిమాండ్ చేసింది. ఆయనపై పోలీసుల సమక్షంలో మతోన్మాదుల దాడి చేయడం అప్రజా స్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమంటూ ఖండించింది. వందకు పైగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, పౌర సంఘాలతో ఏర్పడిన స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ టి.రమేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఆడుతున్న రాజకీయ వికృత క్రీడనే ఈ మతోన్మాదం మూకదాడులని పేర్కొన్నారు. వీటిని ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. రాజ్యాంగ రక్షణ, ప్రజాస్వామ్య రక్షణ నేడు ప్రజల బాధ్యతగా మారిందని అభిప్రాయపడ్డారు.ఉన్మాద శక్తులకు తోడ్పడే విధంగా హేతువాదులు, నాస్తికులు, భౌతికవాదులు, అంబేద్కర్ వాదులు వ్యవహరించకుండా అత్యంత జాగ్రత్తతో మాట్లాడాలని సూచించారు. ప్రభుత్వం ఇలాంటి ఘటన పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తే మతోన్మాదులను సమర్థించినట్టేనని స్పష్టం చేశారు. పోలీసులు తమ ఆధీనంలో, తమ వాహనంలో ఉన్న వ్యక్తికి రక్షణ కల్పించ లేకపోతే ఇక రాష్ట్రాన్నేం కాపాడుతారు? అని ప్రశ్నించారు. ప్రయాణంలో ఉన్న పోలీస్ వాహనాన్ని పట్టుమని పదిమంది కూడా లేని గుంపు ఆపి, అంతసేపు కొట్టటం, బట్టలు తొలగించటం జరుగుతున్నా పోలీసులు లాఠీ కూడా ఉపయోగించకుండా కాలయాపన చేయటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ రక్షణలో ఉన్న వ్యక్తిని ఒక నేరస్త గుంపుకు అప్పగించిన పోలీసులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీజేపీ సర్కార్...పేదల పాలిట గుదిబండ : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల పాలిట గుదిబండగా మారిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే గ్యాస్ ధర పెరిగిందని ఆందోళన చెందుతున్న ప్రజలపై మరోసారి రూ.50 భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ఒకరిద్దర్ని పోషిస్తున్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 2న నియోజవర్గం, 3న మండల కేంద్రాల్లో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను కాపాడండి

- మంత్రి సబితకు ఏఐడీఎస్‌వో,పీఎస్‌ఎస్‌సీ వినతి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను కాపాడాలని ఏఐడీఎస్‌వో, పీఎస్‌ఎస్‌సీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని బుధవారం ఆయా సంఘాల నాయకులు జె మల్లేష్‌రాజ్, నితీష్, నాగరాజ్, అభిషేక్, నేహ కలిసి వినతిపత్రం సమర్పించారు. పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్ విద్యను షిఫ్ట్ పద్ధతిలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యలో విద్యా ప్రమాణాలను దిగజార్చే విధంగా ఓపెన్ బుక్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యావిధానం-2020లో భాగంగా పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ ఉనికికే ప్రశ్నార్థకంగా తయారు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.

మూడ్రోజుల్లో విద్యుత్‌శాఖ సీఎమ్‌డీలతో భేటీ : మంత్రి జగదీశ్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణపై చర్చించేందుకు మూడ్రోజుల్లో సీఎమ్‌డీలతో భేటీ అయ్యి, చర్చిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ (టీఎస్‌పిఈజేఏసీ) ఆధ్వర్యంలో చైర్మెన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకరరావు, కో చైర్మెన్ శ్రీధర్, కో కన్వీనర్ బీసీ రెడ్డి తదితరులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌కు మార్పు, ఆర్టిజన్ల సమస్యలపై కూడా సీఎమ్‌డీలతో చర్చిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మెన్లు గోవర్ధన్, వజీర్, అనిల్‌కుమార్, తులసి నాగరాణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

దేశంలో సిటీ బ్యాంక్ కనుమరుగు

- యాక్సిస్ బ్యాంక్‌లో విలీనం పూర్తి

న్యూఢిల్లీ : భారత్‌లోని సిటీ బ్యాంక్ కార్యకలాపాలు పూర్తిగా యాక్సిస్ బ్యాంక్ చేతిలోకి వెళ్లాయి. ఇకపై సిటీ బ్యాంక్ శాఖలను పూర్తిగా యాక్సిస్ బ్యాంక్ రీబ్రాండింగ్ చేయనుంది. దీంతో సిటీ బ్యాంక్ కనుమరుగు కానుంది. గతేడాది రూ.11,600 కోట్లకు సిటీ బ్యాంక్‌ను యాక్సిస్ బ్యాంక్ కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. తాజాగా విలిన ప్రక్రియ పూర్తి అయ్యింది. దీంతో మార్చి 1 నుంచి భారత్‌లోని సిటీ బ్యాంక్‌కు సంబంధించిన గృహ, వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్ రుణాలు, సేవింగ్ ఖాతాలు తదితర సేవలు యాక్సిస్ బ్యాంక్ పరిధిలోకి వచ్చాయి. 1902లో కోల్‌కతా కేంద్రంగా సిటీ గ్రూపు భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించగా.. వందేళ్లకు పైగా సేవలను అందించింది. భారత్ సహా 13 దేశాల్లో తమ కార్యకలాపాలు రద్దు చేసుకోబోతున్నట్లు 2021లో సిటీ బ్యాంక్ ప్రకటించింది. ప్రస్తుత సిటీ గ్రూపునకు సంబంధించిన అన్ని రకాల ఖాతాదారులు యథాతథంగా సేవలు పొందవచ్చని యాక్సిస్ బ్యాంక్ తెలిపింది. దేశంలోని 18 నగరాల్లో ఏడు కార్యాలయాలు, 21 శాఖలు, 49 ఎటిఎంలు ఉన్నాయి. 30 లక్షల ఖాతాదారులుండగా.. మరో 25 లక్షల సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డులను జారీ చేసింది.

భారత్‌లో సాంసంగ్ కొత్త PC లైన్‌అప్, Galaxy Book3 సిరీస్

నవతెలంగాణ - హైదరాబాద్ : సాంసంగ్ కొత్త PC లైన్‌అప్, Galaxy Book3 Pro 360, Galaxy Book3 Pro మరియు Galaxy Book3 360, ఫిబ్రవరి 24, 2023 నుండి విక్రయంలోకి వచ్చాయి. అంతరాయంలేని బహుళ-పరికరాల కనెక్టివిటీ వారి ఉత్పాదకత మరియు సృజనని ఒక స్థాయి పైకి తీసుకెళ్ళడానికి ప్రీమియమ్ హార్డ్‌వేర్ కావల్సిన వారికి Galaxy Book3 సిరీస్ రూపొందించబడింది. ఈ అంతా-కొత్తదైన Galaxy Book3 సిరీస్, samsung.com, amazon.in ఎంచుకోబడ్డ రిటైల్ ఔట్‌లెట్స్‌లో అందుబాటులో ఉంది.
బహుళ-పరికర ప్రపంచంలో కనెక్టెడ్‌గా ఉండే పరికరాల కొరకు మా వినియోగదారుల ఆకాంక్షలని అవసరాలని మనస్సులో పెట్టుకుని క్రింది స్థాయి నుంచి Galaxy Book3 సిరీస్ నిర్మించబడింది. కీలక పరిశ్రమ భాగస్వాముల సహకారంతో, వినియోగదారులు పని మరియు పనితీరుని సృజనాత్మక పనులను పరికరాలంతటా మరియు ఆపరేటింగ్ సిస్టమ్స్ అంతటా చేసుకునే బహుళ-పరికర కనెక్టివిటీ సామర్థ్యానివ్వడానికి ఒక బెంచ్‌మార్క్‌ని Galaxy Book3 సిరీస్ సెట్ చేస్తుంది. ఆపరేటింగ్ సిస్టమ్ అంతటా అంతరాయంలేని ఫోన్-టూ-PC కనెక్టివిటీ కొరకు కనెక్టెడ్ అనుభవాన్ని యుజర్స్‌కి Galaxy Book3 సిరీస్ అందిస్తుంది.

దక్షిణాదిలో తొలి రీజినల్ రెఫరెన్స్ ల్యాబ్ ఏర్పాటు

- ఏడాదిలో 200 లుపిమిత్రల ఏర్పాటు
- లూపిన్ డయాగ్నోస్టిక్స్ వెల్లడి

హైదరాబాద్ : అంతర్జాతీయ ఫార్మా కంపెనీ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లూపిన్ లిమిటెడ్ కమ్యూనికేషన్ అండ్ సస్టెయినబిలిటీ గ్లోబల్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ శ్వేత ముంజల్‌తో కలిసి ఆ కంపెనీ సిఇఒ రవీంద్రకుమార్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం తమ సంస్థకు 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ యొక్క ఫ్రాంచైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలు ఉన్నాయన్నారు. 24వ లాబరేటరీని బాలానగర్‌లో ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2023-24 ముగింపు నాటికి దక్షిణాదిలో 200 లుపి మిత్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే ఏడాదిలోగా విజయవాడలోనూ ఒక్క లేబరేటరీని ఏర్పాటు చేయనున్నామన్నారు. చికిత్సలో ప్రస్తుతం రోగ నిర్ధారణ పరీక్షలు అత్యంత కీలకంగా మారాయన్నారు. తమ ల్యాబ్‌ల్లో అత్యంత ఖచ్చితత్వంతో కూడిన పరీక్షా ఫలితాలను అందించేందుకు ఉన్నత ప్రక్రియలను అనుసరిస్తామన్నారు.

ఇండియాలో శామ్‌సంగ్ గెలాక్సీ S23 సిరీస్

నవతెలంగాణ - హైదరాబాద్ శామ్‌సంగ్ వారి అత్యంత ఇటీవలి ఫ్లాగ్‌షిప్ స్మార్ట్ ఫోన్ సిరీస్ అయిన గెలాక్సీ S23 సిరీస్, ఫిబ్రవరి 24, 2023 నుండి అమ్మకానికి వెళుతోంది. గెలాక్సీ S23 అల్ట్రా, గెలాక్సీ S23, గెలాక్సీ S23 ఉపకరణాలు గణనీయంగా అతితక్కువ పర్యావరణ ప్రభావాన్ని కలిగి ఉండి అత్యుత్తమ శ్రేణి వినూత్న పరిజ్ఞానముతో ఈ తరానికి సంబంధించిన నవ్యతతో ఉన్నాయి. కొత్త గెలాక్సీ S23 సిరీస్ స్మార్ట్ ఫోన్లను కొనుగోలు చేయాలని చూస్తున్న కస్టమర్లు నేటి నుండి వాటిని Samsung.com ఎంపిక చేయబడిన రిటెయిల్ ఔట్‌లెట్ల నుండి కొనుగోలు చేసుకోవచ్చు. గెలాక్సీ S23 అల్ట్రా, ఐతిహాసిక సునిశితత్వంతో చిత్రాలను గ్రాహ్యత చేసుకోగల అడాప్టివ్ పిక్సెల్స్ తో సరికొత్త 200MP సెన్సార్ తో వస్తుంది. సూపర్ క్వాడ్ పిక్సెల్ AF తో, వెనుకవైపు కెమెరా 50% వేగంగా ఫోకస్ చేయగలుగుతుంది. గెలాక్సీ S23 సిరీస్ పై ఫ్రంట్ కెమెరా ఇప్పుడు నైటోగ్రఫీతో పాటుగా డ్యుయల్ పిక్సెల్ ఆటో ఫోకస్ టెక్నాలజీతో వస్తుంది, అది తక్కువ లైటింగ్ ఉన్న పరిస్థితుల్లో కూడా ఫ్రంట్ కెమెరా నుండి షుటింగ్ చేసుకునే వీలు కలిగిస్తుంది.

తన 5జి నెట్‌వర్క్‌లో 10 మిలియన్ల ప్రత్యేక వినియోగదారులను అధిగమించిన ఎయిర్‌టెల్

నవతెలంగాణ- హైదరాబాద్ : భారతదేశంలో ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్ భారతీ ఎయిర్‌టెల్ ("ఎయిర్‌టెల్") నేడు తన నెట్‌వర్క్‌లో 10 మిలియన్ల ప్రత్యేకమైన 5జి యూజర్ మార్క్‌ను అధిగమించానని వెల్లడించింది. అక్టోబర్ 2022లో దేశంలో 5జి సేవలను అందుబాటులోకి తెచ్చిన మొదటి సర్వీస్ ప్రొవైడర్ ఎయిర్‌టెల్. నేడు, దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎయిర్‌టెల్ 5జి ప్లస్ అందుబాటులో ఉంది. మార్చి 2024 చివరి నాటికి ఎయిర్‌టెల్ 5జి సేవలను ప్రతి పట్టణం, కీలకమైన గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కంపెనీ సన్నాహాలు చేసుకుంటోంది. నవంబర్ 2022లో, వాణిజ్యపరంగా ప్రారంభించిన 30రోజులలోనే తన నెట్‌వర్క్‌లో 1 మిలియన్ ప్రత్యేక వినియోగదారులను సొంతం చేసుకున్న మొదటి మరియు ఏకైక ఆపరేటర్‌గా ఎయిర్‌టెల్ అవతరించింది.

భారతదేశంలో మొదటి క్లౌడ్ కూలింగ్ ఫ్యాన్‌ను విడుదల చేసిన ఓరియెంట్ ఎలక్ట్రిక్

నవతెలంగాణ - హైదరాబాద్ 2.4 బిలియన్ డాలర్ల విలువతో విస్తృత ఉత్పత్తుల శ్రేణి కలిగిన సి.కె.బిర్లా గ్రూపులోని ఓరియెంట్ ఎలక్ట్రిక్ లిమిటెడ్ క్లౌడ్‌చిల్ సాంకేతికత కలిగిన వినూత్న తరహా కూలింగ్ క్లౌడ్ 3 ఫ్యాన్‌ను విడుదల చేసింది. ఓరియెంట్ క్లౌడ్ 3 చల్లని గాలిని అందించడమే కాకుండా, చుట్టుపక్కల ప్రదేశాన్ని కూడా చల్లబరుస్తుంది. దీనితో ఏడాది మొత్తం వేడి ఉష్ణోగ్రతను ఎదుర్కొనే భారతీయ నివాసాలకు ఇది ఉత్తమ ఎంపికగా నిలువనుంది. విలక్షణమైన డిజైన్ కలిగిన ఓరియెంట్ క్లౌడ్ 3 కూలింగ్ ఫ్యాన్ 4.5-లీటరు నీటి ట్యాంకును కలిగి ఉండగా, నీటిని 8 గంటల వరకు ఉంచుకుని, అడ్డకుంలు లేని మరియు పరిణామకారిగా చల్లదనాన్ని అందిస్తుంది. ఈ ఫ్యాను గాలి ఉష్ణోగ్రతను 12 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ జీవనశైలి కూలింగ్ పరిష్కరణ విడుదలతో ఓరియెంట్ ఎలక్ట్రిక్ తన ఆలోచనాత్మక నాయకత్వాన్ని మరోసారి ధ్రువీకరిస్తూ, వినియోగదారుల ఆకాంక్షలతో కూడిన అవసరాలనూ పరిష్కరిస్తోంది.

నెక్సన్ ఈవీ కే2కే రికార్డు

నవతెలంగాణ - హైదరాబాద్ : భారతదేశ అగ్రగామి ఆటోమొబైల్ తయారీ సంస్థ, భారతదేశ ఈవీ విప్లవంలో అ గ్రగామి అయిన టాటా మోటార్స్ నేడిక్కడ శ్రీ నగర్ నుంచి కన్యాకుమారి దా కా తన ఎలక్ట్రిక్ ఎస్ యూవీ -నెక్సన్ ఈవీ ఛాలెంజింగ్ జర్నీని ప్రకటించింది. ఫి బ్రవరి 25 న నెక్సన్ ఈవీ ప్రయాణం ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు నాన్-స్టాప్ గా 4000 కి.మీ. మేర ఈ ప్రయాణం సాగనుంది. (వాహనం ఛార్జిం గ్ కోసం మాత్రమే ప్రయాణం నిలిపివేయబడుతుంది). ఈవీ ప్రయాణంలో వేగవంతమైన కే2కే రికార్డు సృష్టించేం దుకు ఈ ప్రయత్నం జరుగుతోంది. ఒత్తిడి లేని అనుభూతిని అందించేందుకు వీలుగా, టాటా మోటార్స్ తన నె క్సన్ ఈవీ శ్రేణిని 453 కి.మీ.కు మెరుగుపర్చింది. టాటా పవర్ దేశవ్యాప్తంగా హైవే చార్జింగ్ మౌలిక వసతులను మెరుగుపరుస్తోంది, తద్వారా ప్రజలు చార్జింగ్ వసతులను సులభంగా యాక్సెస్ చేసేందుకు వీలు కలుగుతుంది.

వక్ఫ్ భూముల సమస్య పరిష్కారం చెయ్యాలి

కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్

నాలుగో రోజుకు చేరిన జేపీసీ దీక్షలు



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వక్ఫ్ భూముల సమస్యలను తక్షణమే పరిష్కారించాలని కోరుతూ "వక్ఫ్ బాధితుల ఐక్య కార్యాచరణ సమితి" అధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు నాలుగు రోజుకు చేరాయి. దీక్షలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్‌లు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ గౌడ్ మాట్లాడుతూ వక్ఫ్ భూముల సమస్యకు తక్షణమే పరిష్కారం చూపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బుధవారం నాడు దీక్షలో పాల్గొన్న వారిలో శారద, సునీత, ఉమా,రాజేశ్వరి,మురళి కృష్ణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, కో చైర్మన్ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు ప్రహ్లాద్ రెడ్డి, రాజు , మంద జగన్నాథం, రమేష్, వెంక్కన్న, జోషి, భావన, పావని, శ్రీలత, రజినీ, అమర్ నారాయణ, దనాజయ్ రావు మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు, ఈ దీక్ష అధికార పార్టీ హామీలతో ఆగదని, పరిష్కారం కావడం ఒకటే మార్గం అని అన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తాం

కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

డివిజన్ ప్రజలకు ప్రతి హామీలు నెరవేర్చి ప్రజా సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ బనాల గీత అన్నారు. బుధవారం బీరప్ప గడ్డ కమ్యూ నిటీ హాల్ వద్ద, మరియు ఆర్టీసీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల బస్తీవాసులు కార్పొరేటర్ కలిసి సమస్యలు పరిష్కరించవల సిందిగా కోరగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ శివరేజ్ పైప్ లైన్ మరియు సీసీ రోడ్డును నిర్మాణానికై జీహెచ్ఎంసి అధికారులతో కలిసి పలు కాలనీలలో ఆమె పర్యటించారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహకారంతో చిల్కానగర్ డివిజన్‌ని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల్ల కొండల్ రెడ్డి కోకొండ జగన్,బాలు శ్యామ్ శివ, బీరప్ప వాసులు పాల్గొన్నారు.

చిట్యాల వాసి చెరుపల్లి కవితకు డాక్టరేట్

అభినందించిన మాజీ ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హయత్‌నగర్

చిట్యాల పట్టణానికి చెందిన చెరుపల్లి శేషగిరి-కమలమ్మల కుమార్తె, మాజీ శాసనమండలి సభ్యులు, ప్రస్తుత సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సోదరుని కుమార్తె అయిన చెరుపల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణంలో ఆచార్య పెద్దారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో "తెలంగాణ సాయుధ పోరాటంలో ఆరుట్ల దంపతుల పాత్ర - ఒక పరిశీలన" అనే అంశంపై చేసిన పరిశోధనకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కవితకు డాక్టరేట్ ప్రకటించింది. కవిత ప్రస్తుతం మహబుబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు.

ప్రీతి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

ఐద్వా నాయకురాలు వినోద

నవతెలంగాణ-ఉప్పల్

మత్తు డాక్టరు పీజీ చేస్తున్న ప్రీతిపై వేధించి మరణానికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలనీ కొరుతు ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి వినోద్ అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ చౌరస్తాలో ప్రీతికి కొవ్వొత్తుల నివాళులు అర్పించడం జరిగింది. మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం వినోద మాట్లాడుతూ కాలేజీలో హెచ్ఓడి ఫిర్యాదు చేసినప్పుడు వాళ్ల కేర్ తీసుకుంటే ఈ ప్రీతి చనిపోయేది కాదు వాళ్ల నిర్లక్ష్యం వల్ల సమాజానికి వారి కుటుంబానికి ఎంతో ఉపయోగపడే ప్రీతిని కోల్పోవడం అనేది జరిగింది ప్రభుత్వము వెంటనే వారికి న్యాయం జరిగేలాగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు డి.గాయత్రి విజయ భాను మెహర్ చంద్రకళ స్వాతి సునీత కాసింబి పాల్గొన్నారు.

రాష్ట్రంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పనులు జరుగుతున్నాయి

- ప్రగతినివేదన యాత్రలో ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)
- 500కిలోమీటర్ల పైలాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కిషన్ రెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 39వ రోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి తలపెట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర బుధవారం 500కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై మన్నెగూడ వద్ద పైలాను అవిష్కరించి, కేక్ కట్చేయటం జరిగింది. అనంతరం తుర్కయాంజల్లో భారీ రోడ్ షో నిర్వహించటంతో తుర్కయాంజల్ మున్సిపాలిటీ జనసంద్రంగా మారింది. అనంతరం యాంజల్లో నిర్వహించిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి బంటి మాట్లాడుతూ ప్రగతి నివేదన యాత్ర జనవరి 22న నందివనపర్తి గ్రామంలో ఆనందీశ్వరుని ఆశీస్సులు తీసుకొని ప్రారంభమై.. నేటివరకు 2మున్సిపాలిటీలు, 3మండలాలు, 39రోజులు, 71గ్రామాలు, 502 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకొని ఈరోజు తుర్కయాంజల్ మున్సిపాలిటీకి రావటం జరిగిందని, తాను ఇప్పటివరకు అనేక గ్రామాలకు వెళ్లి, గడపగడపకు తిరుగుతున్నప్పుడు... ప్రజలు వారి సొంత కొడుకు ఇంటికి వస్తే ఏవిధంగా వారి సంతోషాన్ని, ఇబ్బందులను పంచుకుంటారో.. అదేవిధంగా వారు తనతో ఆనందాన్ని, బాధలను చెప్పుకున్నారన్నారు. వారు నన్ను ఆదరిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈనియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో కూడా కోట్ల రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. అదేవిధంగా తుర్కయాంజల్ మున్సి పాలిటీ ఏర్పాటు చేసుకోవటం జరిగింది. దీంతో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. తుర్కయాంజల్ మున్సిపాలిటీలో కొందరు నాయకుల మూలంగా అభివృద్ధి కుంటుపడింది. త్వరలో రేడియల్ రోడ్డు నిర్మాణం జరుగుతది. అదేవిధంగా మాల్ వరకు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రగతి నివేదన యాత్రలో బీఆర్ఎస్ పార్టీ తుర్కయాం జల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, నోముల కృష్ణ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మా రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రాగన్న గూడ మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, చెవుల దశరథ, డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్, కౌన్సిలర్స్ కీర్తన విజయానంద రెడ్డి, జ్యోతి, సంగీత మోహన్, భాగ్యమ్మ, స్వాతి, బిఆరెస్ పార్టీ మంచాల మండల అధ్యక్షడు చీరాల రమేష్, బహదూర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుమారుడి పేరుతో భారీ మోసం

బాదితుడి నుండి 2,62,000నగదు వసూలు చేసిన నిందితుడు

నవతెలంగాణ-హయత్‌నగర్



ఆన్లైన్‌లో వీఐపీ క్రికెట్ మ్యాచ్ టికెట్స్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే కుమారుడు పేరుతో ఆన్లైన్‌లో బాదితుడి నుండి 2,62,000నగదు వసూలు చేసిన కేరళకు చెందిన నిందితుడిని రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం సైబర్ ఇన్స్పెక్టర్ నరేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మన్సూరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి 13-06-2022నాడు జరిగే భారత్,సౌత్ ఆఫ్రికా మధ్య జరిగే మ్యాచ్ టికెట్స్ తన వద్ద ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం కు చెందిన నిందితుడు ఆన్లైన్ లో పెట్టడంతో బాదితుడి కి ఆన్లైన్ లో వచ్చిన సమాచారం ద్వారా వీఐపీ కోటాలో టికెట్స్ ఉన్నాయని,తాను అధికార పార్టీ ఎమ్మెల్యే కొడుకునని చెప్పి బాధితుడి నుండి 2,62,000 వసూలు చేసినట్లు ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేరళ రాష్ట్రం కోచిలో పేరుమోసిన సైబర్ నేరస్తుడు అయిన సిరిగిడి ప్రవీణ్. ఆ రాష్ట్రంలో అతనిపై 13కేసులు ఉండగా ట్రాన్సుడ్ వారెంట్ రిమాండ్ పై నగరానికి తెచ్చి అతని వద్ద నుండి 2ఫోన్లు, 5బ్యాంక్ ఖాతాలను సీజ్ చేశారు. రూ.8,90,695 నగదు ఆ బ్యాంక్ లో ఉన్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 12కేసుల్లో ప్రభావితం ఐ ఉన్నట్లు. ఫేస్ బుక్,ఇన్స్టా గ్రామ్,నకిలీ పేర్లతో 2018నుండి చలామణి అవుతున్నాడు.దానికి తోడు సిమ్ కార్డులు,బ్యాంక్ ఖాతాలు,ఫోన్‌లు సేకరణ ద్వారా సులభంగా నగదు అపహరణకు సైబర్ క్రైమ్ ను ఎంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. తదనంతరం బుధవారం అతన్ని రిమాండ్ కు తరలించారు.

నిరుపేదల పాలిట ఆపన్న హస్తంగా సీఎం సహాయనిధి : మంత్రి సబితా

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు అపన్న హస్యంగా మారిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.బుధవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన ఏ. రాములు తండ్రి విజయరావు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స అనంతరం ఆర్థిక స్తోమత లేక మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్ ,యువ నాయకులు యంజాల అర్జున్ ని సంప్రదించి వారు మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.మంత్రి స్పందించి సీఎం సహాయనిధి నుంచి రూ.60 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు. మంత్రి ఆ చెక్కును బాధితుడు రాములుకు అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి సీఎం సహాయ నిధి పథకంతో ఎంతో మేలు చేకూరుతుందన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది మందికి లక్షలాది రూపాయలను మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. చెక్కును అందుకున్న బాధితుడు రాములు యువ నాయకులు అర్జున్ తో మాజీ ఎంపిటిసి దూడల శ్రీనివాస్ గౌడ్ లు కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



అవినీతి..కుటుంబ పాలనను తరిమికొట్టాలి

టీపిసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్ 7,8 డివిజన్ లలో జోరుగా హాత్ సే హాత్ యాత్ర

నవతెలంగాణ-బోడుప్పల్

బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి కుటుంబ పరిపాలనను తరిమికొట్టాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ 8వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, 7వ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని డివిజన్లలో యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్పా రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమిలేదన్నారు.వచ్చే సాధారణ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,17వ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి, 12వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కొత్త ప్రభాకర్ గౌడ్, వరలక్ష్మి, మధు సూధన్ రెడ్డి, పోగుల వీరా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి తరపున వారి సతీమణి జ్యోతి చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తన తోటి మహిళా టీచర్లతో కలసి సైదాబాద్ మండలంలో రెండు జూనియర్ కళాశాలు, పది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఒక అంధ పాఠశాల యందు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ సైదాబాద్ మండల నాయకులు మందడి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జయ టీచర్, ఫిజికల్ డైరెక్టర్లు పర్వత్ గౌడ్, జక్కయ్య పాల్గొన్నారు.

అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మేకా వెంకన్న నియామకం

నవతెలంగాణ-ఎల్బీనగర్

అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మేకా వెంకన్నని నియమిస్తూ ఐహెచ్ఆర్సీ జాతీయ అధ్యక్షులు షేక్ గౌస్ నియామక పత్రం మరియు ఐడి కార్డును అందజేశారు. ఐహెచ్ఆర్సీ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ నేటి సమాజంలో మనవ హక్కులకు రక్షణ కరువైందని అన్నారు. సమాజంలో హక్కుల కోసం పోరాడే వాళ్ళను ప్రభుత్వం వ్యక్తిగత కక్షతో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా భ్రూణ హత్యలు, తండాలలో చిన్న పిల్లల అమ్మకం జరుగుతూనే ఉన్నాయన్నారు. ఖటినమైన శిక్షలు అమలు చేసినప్పటికీ ఆడపిల్లలకు రక్షణ కరువైందన్నారు. నూతనంగా నియమించబడిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కుల పరరక్షణకై ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. సమాజంలో మానవ హక్కుల ఉల్లఘనలకు ఎవరు గురి అయినా కూడా తమను సంప్రదిస్తే తప్పకుండా వారికి న్యాయ సహాయం అందిస్తామని అన్నారు.